


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప
అన్నమయ్య

పేజీలు 8

గురువారం | 12 మార్చి 2026




## కేంద్ర మంత్రులను కలిసిన కడప ఎంపీ

**పులివెందుల మేజర్ న్యూస్:** కడప జిల్లాలో జరుగుతున్న హైవే రోడ్లకు సంబంధించి బుధవారం ఢిల్లీలో కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరిని బుధవారం కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి కలిశారు. కడప జిల్లాలో జరుగుతున్న ముద్దనూరు టు బెంగళూరు విజయవాడ టు బెంగళూరు ఫోర్ లైన్ సిక్స్ లైన్ రోడ్డుకు సంబంధించి పలు విషయాలపై కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందిస్తూ జిల్లాలో జరుగుతున్న సిక్స్‌లైన్ ఫోర్‌లైన్ రోడ్డు పనులకు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు లేకుండా త్వరగా పూర్తి చేసే విధంగా సంబంధిత కాంట్రాక్టర్లు అధికారులకు తెలియజేస్తామన్నారు. అలాగే ఢిల్లీలో కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ని కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి కలసి కొత్త రైల్వే లైన్‌లు ఏర్పాటు మరికొన్ని రైల్ లకు



కమలాపురం, ముద్దనూరు రైల్వేస్టేషన్స్‌లో నిలుపుదలకోసం విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన విధంగా కడప-బెంగుళూరు రైల్వే లైన్‌లో భాగంగా ఇప్పటికే పెండ్లిమర్రి వరకు పూర్తి అయిన లైన్‌ను, ఇప్పుడు పెండ్లిమర్రి నుండి పుట్టపర్తి వరకు (120 కి.మీ) వయా పులివెందుల, ముదిగుబ్బ,

మిగతా 2లో

# నీ చేతిలోనే నీ భవిష్యత్తు!

-వ్యసనాల బారినపడుతున్న యువత

-తల్లితండ్రుల త్యాగాల ఫలితం చదువే మంచి మార్గం

- మంచి భవిష్యత్తు



**వీరబల్లి మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని గ్రామాలు, పట్టణాలలో అనేకమంది విద్యార్థులు జీవనోపాధికై, విద్యార్జనకై కష్టపడుతున్న తల్లితండ్రుల ఆశలను నెరవేర్చే మార్గంలో ఉన్నారు. అయితే కొందరు విద్యార్థులు తాత్కాలిక సుఖాల కోసం వ్యసనాల బారిన పడి జీవితాన్ని ఆగం చేసుకుంటున్నారు. చిన్న వయసులోనే చదువును పక్కన పెట్టి చెడు స్నేహితుల ప్రభావంలో మునిగిపోతున్నారు. కొందరు రాజకీయ ప్రలోభాలకు, సోషల్ మీడియాలో మాయకు చిక్కి తమ భవిష్యత్తును కోల్పోతున్నారు. చదువు ఒక్క విద్యార్థి భవిష్యత్తును మాత్రమే కాదు, సమాజాన్ని మార్చే శక్తిని కలిగిస్తుంది. తల్లితండ్రులు తినీ తినక తమ పిల్లల కోసం కష్టపడుతున్నారు. కొడుకు డాక్టర్ అవ్వాలని, కూతురు ఇంజనీర్ అవ్వాలని ఎంతో గొప్ప ఆకాంక్షతో వారిని చదువించాలనే ప్రయత్నం చేస్తున్నారు. కానీ కొందరు విద్యార్థులు ఆ త్యాగాల విలువను గుర్తించక హాస్టల్ నుండి పారిపోయి, చెడు వ్యసనాలకు లోనవుతున్నారు. ఇది వారి జీవితాన్ని మాత్రమే కాదు, కుటుంబాల ఆశలను కూడా ఛిన్నాభిన్నం చేస్తుంది. ప్రభుత్వం ఉచిత విద్య, వసతి, భోజన సదుపాయాలు కల్పిస్తూ విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపరచడానికి అనేక కార్యక్రమాలు చేపడుతోంది. కానీ ఆ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవడం విద్యార్థుల చేతుల్లోనే ఉన్నది. చదువును నిర్లక్ష్యం చేసే ప్రతి క్షణం భవిష్యత్తు వైఫల్యానికి నాంది కావచ్చు. ప్రతి విద్యార్థి తన మనస్సులో ఒక ప్రశ్న వేసుకోవాలి "నా తల్లితండ్రుల ఆశయాలను నెరవేర్చగలనా? నా జీవితం నాకు మాత్రమే కాదు సమాజానికి ఆదర్శంగా మారగలదా?" ఈ ఆలోచన ప్రతి యువ మనసును మారుస్తుంది. చెడు మార్గాలలో పడకుండా కష్టపడి చదివితే మంచి ఉద్యోగం, మంచి జీవితం మన సొంతం అవుతుంది. ఆపదలో ఉన్న కుటుంబాలకు ఆర్థిక భరోసా ఇచ్చి, సమాజానికి తోడుగా నిలబడడం యువత నిజమైన లక్ష్యం కావాలి.

మిగతా 2లో

## జమ్మలమడుగులో వైసీపీ ప్రస్థానం

- నేడు పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

-నేతల మధ్య సమన్వయ లోపం

- స్థానిక సంస్థల ఎన్నికల నాటికి ఏకతాటి సాధ్యమేనా?




**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ (వైసిపి) నేడు 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సిద్ధమవుతోంది. వైయస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో 2011లో పురుడు పోసుకున్న వైసిపి తొలుత 2014 సార్వత్రిక ఎన్నికల్లో ప్రతిపక్ష స్థానానికే పరిమితం కావడం, 2019 ఎన్నికల్లో భారీ విజయాన్ని సొంతం చేసుకొని అధికారంలోకి రావడం జరిగింది. 2024 ఎన్నికల్లో ఎవరు ఊహించని రీతిలో 11 స్థానాలకే పరిమితం కావడం అందరికీ తెలిసిందే. ఈ ఎన్నికల్లో వైయస్ జగన్ సొంత జిల్లాలో కూడా పట్టు కోల్పోవడం జరిగింది. పార్టీ ఆవిర్భావం నుండి అనేక ఆటుపోట్లను ఎదుర్కొన్న వైసిపి నేడు ఆవిర్భావ వేడుకలకు సిద్ధమైన నేపథ్యంలో జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గంలో ఆ పార్టీ నేతల మధ్య సమన్వయ లోపం స్పష్టంగా కనిపిస్తోందని రాజకీయ

మిగతా 2లో

## మాయమై పోతున్న యమ్మో మన నీటి కాలువలు

- కనుమరుగైన పిల్ల కాలువలు

- ఆక్రములకు గురవుతున్న డిస్ట్రిబ్యూటరీలు

- వ్యవస్థల కంటే వ్యక్తులు గొప్పనా

- మైదుకూరు బద్వేల్ తెదేపా ఇన్చార్జులు స్పందించాలి



2లో..



## పరిష్కారం కోసం
## ప్రజా దర్బార్‌తో ముందడుగు

-నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

**వీరబల్లి,మేజర్ న్యూస్:** ప్రజా సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. బుధవారం నాడు వీరబల్లె మండలం ఓదివీడు సచివాలయం నందు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని వివిధ శాఖల మండల స్థాయి అధికారులతో కలిసి ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని చమర్తి జగన్ మోహన్ రాజు నిర్వహించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటు దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్న గత వైకాపా పాలనలో పరిష్కారం కానీ ఎన్నో రెవెన్యూ సమస్యలతో ప్రజలు నేటికీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అంతేకాకుండా రెవెన్యూ సమస్యల పరిష్కారం కొరకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక

మిగతా 2లో

## కేంద్ర మంత్రులను కలిసిన కడప ఎంపీ

**(మొదటి పేజీ తరువాయి)** అలాగే ముద్దనూరు-పులివెందుల (38 కి.మీ) కొత్త రైల్వే లైన్‌కు నిర్మించేందుకు అనుమతులు ఇచ్చి త్వరగా పూర్తిచేయాలని కోరారు. అదేవిధంగా కమలాపురం రైల్వేస్టేషన్‌లో చెన్నై-ముంబై మెయిల్ ఎక్స్‌ప్రెస్‌కు నిలుపుదల కల్పించడం ముద్దనూరు రైల్వేస్టేషన్‌లో కాచిగూడ-పుదుచ్చేరి మరియు కడప-గుంతకల్ స్పెషల్ ట్రైన్లకు నిలుపుదల కల్పించాలని మంత్రి దృష్టికి కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి తీసుకెళ్లడం జరిగింది.

## జమ్మలమడుగులో వైసీపీ ప్రస్థానం

**(మొదటి పేజీ తరువాయి)**పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. జమ్మలమడుగు అసెంబ్లీ స్థానం నుండి 2014లో వైసీపీ పక్షాన ఆదినారాయణ రెడ్డి విజయం సాధించినప్పటికీ పార్టీ ఫిరాయించి ఏకంగా రెండేళ్లపాటు రాష్ట్ర మంత్రిగా వ్యవహరించారు. 2019 ఎన్నికల్లో ఈ నియోజకవర్గము నుండి టిడిపి అభ్యర్థిగా రామసుబ్బారెడ్డి, కడప పార్లమెంట్ టిడిపి అభ్యర్థిగా ఆదినారాయణ రెడ్డి పోటీచేసి ఘోర పరాజయం పాలయ్యారు. అనంతరం జరిగిన రాజకీయ పరిణామాల్లో ఆదినారాయణ రెడ్డి బిజెపి కండువా కప్పుకోగా, రామ సుబ్బారెడ్డి వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. 2019 ఎన్నికల్లో సుమారు 51 వేల ఓట్ల మెజారిటీతో వైసిపి అభ్యర్థిగా విజయం సాధించిన డాక్టర్ సుధీర్ రెడ్డి 2024 ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి ఆదినారాయణ రెడ్డి చేతిలో ఓటమి చవిచూశారు. 2024 ఎన్నికల అనంతరం డాక్టర్ సుధీర్ రెడ్డి పార్టీతో అంటీ ముట్టనట్లు వ్యవహరించడంతో పార్టీ అధినేత వైయస్ జగన్ నియోజకవర్గ పార్టీ ఇన్చార్జి బాధ్యతలను రామసుబ్బారెడ్డికి అప్పగించిన సంగతి అందరికీ తెలిసిందే. అదే సమయంలో డాక్టర్ సుధీర్ రెడ్డిని పార్టీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడిగా నియమించారు. అయినప్పటికీ డాక్టర్ సుధీర్ రెడ్డి, రామ సుబ్బారెడ్డిల మధ్య సమన్వయం కుదరలేదని ఆ పార్టీ వర్గాలే అభిప్రాయపడుతున్నాయి. ఒకవైపు స్థానిక సంస్థలకు ఎన్నికల నగారా మోగుతున్న వేళ వీరిరువురు ఏకతాటి పైకి రాకపోవడం ఆ పార్టీ కార్యకర్తలను గందరగోళానికి గురిచేస్తుంది. ఇలాంటి నేపథ్యంలో నేడు పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా జమ్మలమడుగు, ముద్దనూరు, కొండాపురం, పార్టీ కార్యాలయాల్లో జరిగే కార్యక్రమాల్లో రామసుబ్బారెడ్డి పాల్గొనబోతున్నారు. డాక్టర్ సుధీర్ రెడ్డి విషయం గోప్యంగానే ఉంది. 2029 ఎన్నికల్లో విజయమే పరమావధిగా శ్రమిస్తున్న వైసిపి అధిష్టానానికి జమ్మలమడుగు నేతల మధ్య కొనసాగుతున్న విభేదాలను పరిష్కరించడం ఒక సవాలుగా మారిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## పరిష్కారం కోసం ప్రజా దర్బార్‌తో ముందడుగు



**(మొదటి పేజీ తరువాయి)** ప్రణాళికలు రూపొందించి గ్రామసభలు నిర్వహించిన కొంతమంది రెవెన్యూ అధికారుల అలసత్వం వల్ల సమస్యలు నేటికీ పరిష్కారం కాకపోవడం విచారకరమన్నారు. అదేవిధంగా ప్రజాదర్బార్ నందు వచ్చే సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చమర్తి జగన్ మోహన్ రాజు స్పష్టం చేశారు. అంతకుముందు ప్రజలు ప్రజా దర్బార్ కు తరలిరాగా అర్జీలు స్వీకరించి వారి సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించాలి

### - ఎంపిడిఓ శ్రీధర్ రావు

**పెద్దమండ్యం,మేజర్ న్యూస్ :** సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించాలని పెద్దమండ్యం ఎంపిడిఓ శ్రీధర్ రావు సూచించారు. బుధవారం వెలిగల్లు పంచాయతీ, బండమీదపల్లె గ్రామ సచివాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడీఓ మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని సూచించారు. విధులు పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖా పరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా అర్హులైన ప్రజలకు సంక్షేమ పథకాలను సకాలంలో అందేవిధంగా చొరవ చూపాలని ఆదేశించారు.







## మాయమై పోతున్న యమ్మో మన నీటి కాలువలు

### - కనుమరుగైన పిల్ల కాలువలు
### - ఆక్రములకు గురవుతున్న డిస్ట్రిబ్యూటరీలు
### - వ్యవస్థల కంటే వ్యక్తులు గొప్పనా
### - మైదుకూరు బద్వేల్ తెదేపా ఇన్చార్జులు స్పందించాలి

**బ్రహ్మంగారిమఠం మేయర్ న్యూస్:** కృష్ణదేవరాయలు అశోకుడు రోడ్డు వెంటచెట్లు నాటించెను దాహార్తిని తీర్చేందుకు తటాకాలు చెరువులు తవ్వించెను అంటూ పుస్తకాల్లో చదువుకొని ఉంటాం అంత మంచి పనులు చేసిన వారిని గుర్తుంచుకుంటాం అదినిజమే ప్రస్తుతం ప్రభుత్వం మన పన్నులతో మనకోసం తవ్వించిన సాగునీటి కాలువలు కళ్ళముందే పొలాలు అయిపోతుంటే కళ్ళ వెంట నీళ్లురావా నాడు ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉండగా మైదుకూరు బద్వేల్ నియోజకవర్గం లోని వెనుకబడిన ప్రాంతాలకు సాగునీరు అందించి సస్యశ్యామలం చేయాలనే ఉద్దేశంతో బ్రహ్మ సాగర్ కు అంకురార్పణ చేశారు చాలావరకు పెద్దపెద్ద పనులు ఆయన పూర్తిచేశారు అనంతరం ముఖ్యమంత్రి గా వచ్చిన కడప జిల్లావాసి వ్యవసాయానికి సాగునీటికి పెద్దపీటవేసే రాజశేఖర్ రెడ్డి మిగిలిన పనులను పూర్తి చేసి బ్రహ్మ సాగర్ నీరు నింపే కార్యక్రమాన్ని మొదలెట్టారు అన్ని బాగానే ఉన్నా బ్రహ్మం సాగరు వద్ద ఉన్న పొలాలు అక్రమార్కుల పాలు కావడంతోపాటు బ్రహ్మ సాగర్ నిర్మాణానికి ఉపయోగించిన యంత్రాలు పైపులు అవన్నీ ఒక్కొక్కటిగా మాయమైపోతు న్నాయి వీళ ్ళ త్రవ్వించిన కాలువలు మాత్రం ఆక్రమణదారుల చేతుల్లోకి వెళ్లిపోయాయి దాదాపు 1000 కోట్లకు పైగా అంచనాలతో మెయిన్ కాలువలు డిస్ట్రిబ్యూటరీలు ఉప డిస్ట్రిబ్యూటరీలు పిల్ల కాలువలను పూర్తి చేసి బిల్లులు చేసుకున్నారు. చాలావరకు డిస్ట్రిబ్యూటర్లు వెంట నీళ్లు నడిచాయి ప్రభుత్వం తీసిన పిల్ల కాలువలు మచ్చుకైనా కనిపించవు డిస్ట్రిబ్యూటరీలు మాత్రం 25 మీటర్ల వెడల్పుతో భూసేకరణ చేసి ఆయా రైతులకు నష్టపరిహారం కూడా చెల్లించారు అయితే భూముల రేట్లు పెరగడం కాలువ చిన్నదిగా ఉండటం స్థల సేకరణ చేసిన భూమిని ఆయా పొ లాల వారు ఆక్రమించుకొని కా లువలు లేకుండా చదును చేస్తున్నారు మరో రెండు మూడు ఏళ్లలో ఈ భూదాహంతో వేల కోట్లు ఖర్చు చేసినిర్మించిన కాలువలు కనిపించవు. కాలువల మరమ్మతు చేయడానికి ఎలాగూ ప్రభుత్వం దగ్గర నిధులు లేవు . అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడరు మెయిన్ కాలువలకు డిస్ట్రిబ్యూటర్ ల కు తేల్వాండ్ లో తప్ప మిగిలిన కాలువ లైనింగ్ కూడా పూర్తి చేశారు ఎవరు ఎక్కడ ఇష్టమైతే అక్కడ లైనింగ్ పగలగొట్టి కాలు వకు అడ్డంగా మట్టితోలేస్తున్నారు ఎంతసేపు చెరువులు కుంటలు ద్వారా నీరుమల్లించి అడ్డదారుల ద్వారా పొలాలకు నీళ్లు మళ్లించుకుంటున్నారు అదేమంటే కాలువలు పూర్తి వేశారు మేమేం చేయమంటా అంటూ రైతులు పేర్కొంటున్నారు. ఇన్ని వందలాది ప్రదేశాలలో ఆక్రమణ జరిగిన ఒక్క రైతు కైనా నోటీస్ ఇచ్చి ఆక్రమణ తొలగించమని కానీ కేసు పెట్టి శిక్షిస్తారని భయం కానీ లేకపోవడంతో ఈ కాలువలు కనుమరువెయ్యేందుకు అవకాశం దొరికింది గుండం రాంచిపల్లె బ్రాంచ్ కెనాల్ లో సబ్ బ్రాంచ్ 1 సబ్ బ్రాండ్ సిక్స్ పదుల సంఖ్యలో కాలువ పూడ్చివేతలు జరిగాయి పులివీడు వద్ద నుంచి సగిలేరు వరకు రెండు కిలోమీటర్ల కాలువ రియల్ ఎస్టేట్ భూదానికి పొలంగా మారిపోయింది ఇప్పటికైనా మైదుకూరు బద్వేల్ ఇన్చార్జులు కాలువలు పూడ్చిన రైతులకు నోటీసులు ఇచ్చి సొంత ఖర్చులతో అడ్డు తొలగించాలని పోలీస్ స్టేషన్ ద్వారా ఒత్తిడి చేస్తే తప్ప కాలువ పూడ్చివేతల ఆగవు ఇలాగే వదిలేస్తే కొన్నేళ్లలో కాలువల రూపురేఖలే కనిపించవు.

## బాల్య వివాహ నివారణ, మహిళా భద్రత, 'శక్తి' యాప్ వినియోగం, అవగాహన

### -అర్బన్ సీఐ రామకృష్ణ..



**బద్వేల్ మేజర్ న్యూస్:** బాల్య వివాహ నివారణ మరియు ఆత్య అవసరాలలో మహిళా భద్రత, 'శక్తి' యాప్ వినియోగించడం ద్వారా కలువు ప్రయోజనాలపై విద్యార్థినులకు ప్రత్యేక, అవగాహన కార్యక్రమాన్ని అర్బన్ సీఐ రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని డా. అంబేద్కర్ బాలికల పాఠశాల లో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బద్వేలు అర్బన్ సి.ఐ రామకృష్ణ సాయంత్రం పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భముగా విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి, స్కూల్, మరియు హాస్టల్‌లో ఎదుర్కొంటున్న సమస్యలను వివరంగా తెలుసుకున్నారు. అదేవిధంగా, విద్యార్థులలో అవగాహన పెంచే ఉద్దేశంతో బాల్య వివాహ నివారణ, మహిళా భద్రత, 'శక్తి' యాప్ వినియోగం, అత్యవసర సేవలైన డయల్ 112, 1090 మహిళా హెల్ప్‌లైన్ గురించి, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించిఅవగాహ న కల్పించారు. పోలీసు శాఖ విద్యార్థుల భద్రత, శ్రేయస్సు కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని విద్యార్థులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల లోని ఉపాధ్యాయులు విద్యార్థులు పాఠశాల సిబ్బంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నీ చేతిలోనే నీ భవిష్యత్తు!

**(మొదటి పేజీ తరువాయి)**అందుకే ఓ విద్యార్థి ఆలోచించు, మార్పు వైపు నడుచు. నీ చేతిలోనే నీ భవిష్యత్తు ఉంది. కాలయాపనకు కాదు, కృషికి ప్రాధాన్యత. సాధాన్యత ఇవ్వు, నీ తల్లితండ్రుల త్యాగాలు వృథా కాకుండా గొప్ప ఆశయోధుడిగా ముందుకు సాగు. మంచి విద్యార్థులుగా మారి సమాజానికి వెలుగునిచ్చే దీపాలుగా నిలవాలి.

## పాలిసెట్‌కు ఉచిత కోచింగ్



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పాలిటెక్నిక్ విద్యలో ప్రవేశం పొందేందుకు నిర్వహించబడే పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (పాలిసెట్) -- 2026కు సంబంధించి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రొద్దుటూరు ప్రిన్సిపాల్ పాలెం గురుమూర్తి రెడ్డి పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు పూర్తయ్యిన అనంతరం ఏప్రిల్ 1వ తేదీ నుండి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రొద్దుటూరులో పాలిసెట్ – 2026కు ఉచిత కోచింగ్ తరగతులు నిర్వహిస్తామని తెలిపారు. అనుభవజ్ఞులైన అధ్యాపకుల ద్వారా విద్యార్థులకు గణితం, భౌతికశాస్త్రం మరియు రసాయనశాస్త్రం అంశాలలో ప్రత్యేక శిక్షణ ఇవ్వబడుతుందని చెప్పారు. పాలిసెట్ ద్వారా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రొద్దుటూరులో సివిల్ ఇంజనీరింగ్, కంప్యూటర్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్ వంటి ముఖ్యమైన బ్రాంచ్‌లలో ప్రవేశానికి సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. డిప్లమో కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాలలో విస్తృతమైన ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని, అలాగే ఉన్నత విద్యగా బీటెక్ రెండవ సంవత్సరంలో చేరే అవకాశం కూడా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. తక్కువ సమయంలో మంచి ఉద్యోగావకాశాలు కలిగించే కోర్సులు కావడంతో పాలిటెక్నిక్ విద్యకు ప్రస్తుతం మంచి ప్రాధాన్యం పెరుగుతోందని చెప్పారు. అలాగే పాలిసెట్ -- 2026 పరీక్షకు దరఖాస్తులు ఏప్రిల్ 4 వరకు స్వీకరించబడతాయని, పరీక్ష ఏప్రిల్ 25న నిర్వహించబడుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు. లేదా 9502078159, 9912342022 మొబైల్ నెంబర్ లను సంప్రదించాలని తెలిపారు.

## చదువుల తల్లి“సరస్వతి”కి అవమానమా?

**-అధికారుల వైఖరికి నిరసనగా 13న వైవియూ బంద్, నల్ల జెండాలతో నిరసన తెలుపుతాం**
**-వైవియూలోనే కాన్వకేషన్ నిర్వహించాలి -ఆర్.ఎస్.ఎఫ్.... డిమాండ్**




**పెండ్లిమర్రి, మేజర్ న్యూస్:** విద్యార్థుల చదువులను అవమాన పరిస్తే సహించేది లేదని, వైవియు అధికారుల వైఖరికి నిరసనగా ఈ నెల 13 న బంద్ నిర్వహిస్తున్నట్లు ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం. ఓబులేసు యాదవ్, వైవియు పరిరక్షణ కమిటీ కన్వీనర్ అమృత్ కుమార్, కో- కన్వీనర్ భరత్ సింహ తెలిపారు. బుధవారం వైవియు లో విద్యార్థులతో కలిసి నల్ల జెండాలు చేతబట్టి,బాలూన్స్ పట్టుకొని ఆందోళన నిర్వహించారు అనంతరం ప్రధానగేట్ వద్ద నుండి పరిపాలన భవనంవరకు ర్యాలీ చేపట్టారు యూనివర్సిటీ లోనే కాన్వకేషన్ నిర్వహించాలని, ప్రైవేట్ కళ్యాణ మండపంలో వద్దంటు పెద్దఎత్తున నినాదాలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు,,, విద్యార్థులు ఎంతో ఉన్నత ఆశయాలతో తమ చదువులు పూర్తి చేసుకొన్న,డిగ్రీ పట్టాలు మాత్రం యూనివర్సిటీలో కాకుండా ప్రయివేట్ కల్యాణ మండపంలో నిర్వహించడం చాలా దారుణ విషయం అన్నారు. ఎంతో ప్రాముఖ్యత గల యూనివర్సిటీ కాన్వకేషన్‌కు గవర్నర్ వస్తున్న సందర్భంగా, యూనివర్సిటీ లోనే కాన్వకేషన్ నిర్వహించడం వలన వై.వి.యు.కే మంచి పేరు వస్తుందన్నారు. కానీ వైవియి అధికారులు చేతకానితనం తో వైవియులో నిర్వహించలేమని చేతులెతేశారు అన్నారు. ఇప్పటివరకు జరిగిన అన్ని కాన్వకేషన్లు వై.వీ.యూ.లోనే జరిగాయని అన్నారు. కానీ ఇప్పటి వైవియు అధికారుల నిర్లక్ష్యం, అసమర్థత వలన వైవియులో కాన్వకేషన్ నిర్వహించ లేక పోతున్నారని అన్నారు. విద్యార్థులను కలుపుకొని ఇంకా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో =ాఖీ జిల్లా అధ్యక్షులు వంశీ, కార్యదర్శి సాయి , వర్కింగ్ ప్రెసిడెంట్ సూర్య వంశీ,శివ, నాయకులు సుదర్శన్ రెడ్డి,వైవియు పరిరక్షణ కమిటీ సభ్యులు జస్వంత్, మల్లికార్జున, ప్రభాస్, శివ, అమర్ తదితరులు పాల్గొన్నారు

## బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శిగా చంద్రశేఖర్



**కడప టౌన్, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ కడప జిల్లా ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శిగా ఎం.చంద్రశేఖర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఈ అవకాశం కల్పించిన బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పనతల సురేష్, కడప జిల్లా బిజెపి అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డి, ఎస్సీ మోర్చా కడప జిల్లా అధ్యక్షులు పుట్టిక వెంకటరమణలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్ బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర సోషల్ మీడియా కో కన్వీనర్ మాచునూరు హరికృష్ణ, ఓబులేసు, జిల్లా, రాష్ట్ర నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో బిజెపి బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అందరిని కలుపుకుని వెళ్లి పార్టీ అభ్యున్నతికి పాటుపడతానని చెప్పారు. ప్రధానమంత్రి మోడీ సారథ్యంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ, ప్రపంచ నాలుగవ ఆర్థిక శక్తిగా ఎదుగుతుందని చంద్రశేఖర్ వివరించారు.

# దేశభక్తి,క్రమశిక్షణ, సేవా భావానికి ప్రతీక స్కౌట్

**- యూనిట్ లీడర్ల సమావేశంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా వెల్లడి**



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** దేశభక్తి,క్రమశిక్షణ, సేవా భావానికి ప్రతీక స్కౌట్ అని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు. బుధవారం మధ్యాహ్నం పట్టణంలోని హోప్ మున్సిపల్ హై స్కూల్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ లీడర్ల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ స్కౌట్ శిక్షణతో విద్యార్థులకు బంగారు భవిష్యత్తు సమకూరుతుందన్నారు. స్కౌట్‌లో చేరడం ద్వారా విద్యార్థి దశ నుండే తల్లిదండ్రులు, గురువులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ సమాజం పట్ల బాధ్యతగా నడుచుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. నిజజీవితంలో విద్యార్థులు ఎదుర్కొనే సవాళ్లను అధిగమించడానికి స్కౌట్ శిక్షణ తోడ్పడుతుందన్నారు. హార్సిలీహిల్స్ లోని స్కౌట్ ప్రాంతీయ శిక్షణ కేంద్ర మరమ్మతులకు రూ. 50 విరాళంగా ఇస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన మరొక ముఖ్య అతిథి జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ కే.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ అన్నిరకాల ప్రభుత్వ,ప్రవేట్ పాఠశాలల్లో స్కౌట్ యూనిట్లను ఏర్పాటు చేయడం తప్పనిసరి అని అన్నారు. స్కౌట్ నందు చేరి శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు విద్యా,ఉద్యోగ అవకాశాలలో రిజర్వేషన్ సౌకర్యం కలదన్నారు. అనంతరం జిల్లా కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో స్కౌట్ ఉద్యమాన్ని మరింత విస్తరించేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయడం జరుగుతూ ఉందన్నారు. అనంతరం ఇటీవలే బేసిక్ మరియు అడ్వాన్స్ శిక్షణ పూర్తి చేసుకున్న స్కౌట్ మాస్టర్లకు,గైడ్ కెప్టెన్లకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎల్.టి లక్ష్మీకర్,అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్,ఆపదమిత్ర కో-ఆర్డినేటర్ గురునాథరెడ్డి,రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు సిద్ధారెడ్డి,అడ్వాన్స్ స్కౌట్ మాస్టర్ ఈశ్వరయ్య, మహమ్మద్ ఖాన్,హర్షవర్ధన్ రెడ్డి,లక్ష్మీపతి,విద్యాధరరావు,మధుకర్ రెడ్డి,గైడ్ కెప్టెన్లు రమా భార్గవి,షమభాను,గీత,స్కౌట్ మాస్టర్లు గైడ్ కెప్టెన్లు పాల్గొన్నారు.

## ముగ్గురు గంజాయి స్మగ్లర్లు అరెస్ట్





**కడప క్రైమ్ మేజర్ న్యూస్:** కడప నగరంలోని చిన్నచౌక్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అమ్ముతున్న ముగ్గురు స్మగ్లర్లను అరెస్టు చేసి వారి వద్ద నుండి నాలుగు కేజీల 400 గ్రాములు గంజాయి ఒక ఎలక్ట్రానిక్ వెయిటింగ్ మిషన్ ఒక మొబైల్ 2000 నగదు స్వాధీనం చేసుకున్నట్లు డి.ఎస్.పి వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి సమాచారం వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొంతకాలంగా చిన్నచోక్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి విక్రయాలు జరుగుతున్నట్లు పక్కా సమాచారం రావడంతో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సి ఐ ఓబులేసు ఎస్సై రాజరాజేశ్వర్ రెడ్డి ప్రతాప్ రెడ్డి కలిసి నిఘా ఉంచడం జరిగిందని ఈ సందర్భంలో తాడిపత్రి తిరుపతి బైపాస్ రోడ్డులో దేవుని కడప ఆర్చి సమీపంలో గంజాయి వికరిస్తున్న సాన్నే హరికృష్ణ, పాలేటి గాళ్ళ సురేష్ బాబు, పార్నపల్లి నవీన్, ముగ్గురు వ్యక్తులను బుధవారం అరెస్టు చేసి వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కుతరలించమని తెలిపారు. కేసును త్వరితగతంగా చేదించి గంజాయి స్మగ్లర్లను పట్టుకున్న చిన్నచోక్ సిఐ ఓబులేసు, ఎస్సై రాజరాజేశ్వర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, సిబ్బంది శివకుమార్, ఖాదర్, హుస్సేన్ తదితరులను జిల్లా ఎస్పీ నచికేతి విశ్వనాథ్ అభినందించడం జరిగింది.

# రంజాన్ లో శ్రేష్ఠమైన రాత్రి – లైలతుల్ ఖదర్

**-సమీర్ బాష హిందీ స్కూల్ అసిస్టెంట్ జడ్పీహెచ్ఎస్..**



**కడప మేజర్ న్యూస్:** ఇస్లాం మతంలో అత్యంత పవిత్రమైన నెలగా భావించే రంజాన్ నెలలో ఒక ప్రత్యేకమైన పవిత్ర రాత్రి ఉంటుంది, ఆ రాత్రినే లైలతుల్ ఖదర్ అని అంటారని జి సమీర్ బాష హిందీ స్కూల్ అసిస్టెంట్ జడ్పీహెచ్ఎస్ అన్నారు, ఈ సందర్భంగా బుధవారంత ఆయన మాట్లాడుతూ ఈ రాత్రి గురించి పవిత్ర గ్రంథమైన ఖురాన్ లో ప్రత్యేకంగా ప్రస్తావించబడింది. ఖురాన్ ప్రకారం, లైలతుల్ ఖదర్ రాత్రి వెయ్యి నెలల కంటే కూడా శ్రేష్టమైనది. వెయ్యి నెలలు అంటే 83 సంవత్సరాల నాలుగు నెలలు ఈ ఒక్క రాత్రి దైవారాధనలో గడిపితే 83 సంవత్సరాలు గడిపినంత పుణ్యం సిద్ధిస్తుంది. ఈ రాత్రి మానవుల ఉపాధి, మనిషి జీవన్ మరణాలు, మనుషుల కర్మలు, నిర్ణయాలు జరుగుతాయి. ఈ రాత్రి దైవదూతలు దివి నుంచి భువి పై అవతరించి దైవ కారుణ్యాన్ని భూమండలం అంతా కురిపిస్తాయి, ఈ రాత్రి ఎవరైతే పూర్తి ఏకాగ్రతతో తన తప్పులను పాపాలను శాశ్వతంగా వదిలి క్షమాపణలు దైవంతో కోరుకుంటాడో అతని క్షమాపణలు స్వీకరించబడతాయి. ఎవరైతే ఈ రాత్రి దైవారాధనలో కేవలం దైవ ప్రసన్నతకై నిమగ్నమవుతాడో అతను దైవదృష్టిలో అత్యంత గౌరవనీయుడవుతాడు మరి ఎవరైతే ఈ రాత్రిని దైవారాధనలో గడపక సమయాన్ని వృధా చేస్తాడో అతడు సకల శుభాల్ని కోల్పోతాడు, ఈ రాత్రి ముస్లింలు చేసే ప్రార్థనలు, దానధర్మాలు, మంచి పనులు సాధారణ రోజుల కంటే అనేక రెట్లు ఎక్కువ ఫలితాన్ని ఇస్తాయని విశ్వసిస్తారు. అందువల్ల ఈ రాత్రిని ముస్లింలు ఎంతో భక్తి, ప్రార్థనలతో గడుపుతారు. ఇస్లామీయ సంప్రదాయం ప్రకారం ఈ రాత్రిలోనే మొదటిసారిగా ఖురాన్ వాక్యాలు ప్రవక్త అయిన మహమ్మద్ (స )గారికి అవతరించాయి. అందువల్ల ఈ రాత్రికి ఇస్లాం మతంలో అపారమైన ప్రాధాన్యం ఉంది, లైలతుల్ ఖదర్ సాధారణంగా రంజాన్ నెలలో చివరి పది రోజులలోని బేసి (ఓడ్ ) తేదీలలో వస్తుందని ముస్లింలు విశ్వసిస్తారు. ముఖ్యంగా 21వ, 23వ, 25వ, 27వ లేదా 29వ రాత్రుల్లో ఏదో ఒక రాత్రి ఇది ఉండవచ్చని హదీసులు సూచిస్తున్నాయి, అందువల్ల చివరి పది రోజుల్లో ముస్లింలు ఎక్కువగా ప్రార్థనలు చేస్తూ మసీదుల్లో ప్రత్యేక నమాజులు నిర్వహిస్తారు, ఈ రాత్రి ముస్లింలు నమాజ్, దువాలు, ఖురాన్ పఠనం, దానం వంటి ఆధ్యాత్మిక కార్యాల్లో పాల్గొంటారు. తమ పాపాలకు క్షమాపణ కోరుతూ, సమాజ శాంతి, సౌభ్రాతృత్వం కోసం ప్రార్థనలు చేస్తారు. లైలతుల్ ఖదర్ మనిషికి ఆత్మపరిశీలన చేసుకునే అవకాశం కలిగించే పవిత్ర రాత్రిగా భావించబడుతుంది. సత్యం, నీతి, దయ, సేవ వంటి విలువలను ఆచరించడానికి ఇది ప్రేరణనిస్తుంది. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం రంజాన్ చివరి పది రోజులలో అధికంగా దైవారాధనలో గడిపేవారు కుటుంబ సభ్యులను కూడా మేల్కొల్పేవారు. హజరత్ ఆయేషా (ర. జి)ప్రవక్త ను ఇలా అడిగారు. ఓ ప్రవక్త (స)నాకు గనుక లైలతుల్ ఖదర్ లభిస్తే నేను ఏమి చేయాలి దానికి ప్రవక్త (స)ఈ దువా పఠించమన్నారు. అల్లాహుమ్మ ఇన్నక అఫువ్వున్ తుహిబ్బుల్ ఆఫ్వ ఫఅఫు అన్ని ఈ రాత్రి దైవదూతలు హజ్రత్ జిబ్రీల్ (అ)భూమి పైకి దిగి వస్తారు, ఎవరైతే నిలబడి లేదా కూర్చొని దైవారాధనలో నిమగ్నమై ఉంటాడో అతని కోసం దైవదూతలు దుఆ చేస్తారు, ఈ రాత్రిలో ఇలాంటి చెడుకు ఆస్కారం లేదు, ఎందుకంటే దైవ నిర్ణయాలన్నీ మానవాళి మేలు కోసమే, ఈ నిర్ణయాలలో ఎలాంటి చెడుపు ఉండదు, ఒకవేళ ఏదైనా జాతిని అంతమొందించే నిర్ణయం తీసుకున్న అది కూడా మానవాళి మేలు కోరే ఉంటుంది . ఈ రాత్రులు ఎవరైతే చిత్తశుద్ధితో దైవ సంతృప్తి కోసం ఆరాధనలు చేస్తారో వారి ప్రతి ఆరాధనను దైవం స్వీకరిస్తాడు. దైవం అందరికీ రంజాన్ మరియు లైలతుల్ ఖదర్ శుభాలను సమృద్ధిగా పొందే భాగ్యం ప్రసాదించాలని కోరుకున్నారు.

సూర్య
www.suryaa.com

గురువారం
12 మార్చి 2026

# నవసృజన్ 2026 కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి

## విద్యార్థులకు బహుమతులు,"డీప్ లెర్నింగ్ ఫర్ బిగినర్స్" పుస్తకావిష్కరణ




**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** మండలంలోని వైవియులో డా.వైఎస్‌ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ నిర్వహించిన సాంస్కృతిక ఉత్సవం నవ సృజన్– 2026 కార్యక్రమంలో భాగంగా కమలాపురం ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణ చైతన్య రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, కళా ప్రదర్శనలు సృజనాత్మక పోటీలు ఆకట్టుకున్నాయి. అనంతరం క్రీడల్లో పాల్గొన్న విద్యార్థి విద్యార్థినులకు ఎమ్మెల్యే బహుమతులు అందజేశారు. అనంతరం 'డీప్ లెర్నింగ్ ఫర్ బిగినర్స్' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలోఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూవిద్యార్థుల్లోఉన్న సృజనాత్మ కతను అభినందిస్తూ, కళలు, డిజైన్ మరియు ఆర్కిటెక్చర్ రంగాలలోఅంకిత భావంతో ముందుకుసాగాలని ఆయన సూచించారు. యువతతమప్రతిభను సమాజ అభివృద్ధికిఉపయోగించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..



# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

**నందలూరు మేజర్‌న్యూస్:**
బుధవారం తెలుగుదేశం పార్టీ అనుబంధ విద్యార్థి విభాగం టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ యూత్ ఆధ్వర్యంలో నందలూరు ప్రభుత్వ జడ్పీహెచ్ హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు ఒత్తిడికి లోనవ్వకుండా ఏకాగ్రతతో చదివి పరీక్షలు రాయాలన్నారు. పదవ తరగతి అనేది తొలిమెట్టని ఈ పరీక్షలో ఉత్తీర్ణులయితే రానున్న రోజుల్లో ఉన్నత చదువులు చదవడానికి మంచి అవకాశం ఉంటుందని విద్యార్థులందరూ శ్రద్ధగా చదివి మంచి మార్కులతో పాస్ అవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాజంపేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బండారు రెడ్డి శేఖర్, వేణు యూత్, కోన శివ ప్రసాద్, ఈరి వేణుగోపాల్, ఆవుల రమేష్, సాయినాథ్ గౌడ్ , మహేష్ తదితరులు పాల్గొన్నారు



# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు వేదవ్యాస విద్యార్థులు ఎంపిక



**ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్:** పట్టణం లోని నెహ్రూ రోడ్డులో ఉన్న వేదవ్యాస డిగ్రీ కళాశాల విద్యార్థులు మరోసారి తమ ప్రతిభను చాటుకున్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన గ్రామ డాక్ సేవక్ ఉద్యోగాలకు కళాశాలకు చెందిన విద్యార్థులు ఎంపికై అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. కళాశాలలో మూడవ సంవత్సరం చదువుతున్న ఎం.మనోజ్ఞ, రెండవ సంవత్సరం చదువుతున్న యు.రఫీ లు గ్రామ డాక్ సేవక్ పోస్టులకు దరఖాస్తు చేసుకోగా, సర్టిఫికెట్ల పరిశీలన అనంతరంవిడుదలైనఫలితాల్లోవీరు ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంట్ ఎల్. నాగేశ్వర రెడ్డి తెలిపారు. విద్యార్థుల్లోని ప్రతిభను గుర్తించి, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలపై కళాశాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, వారికి ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ శిక్షణ వల్ల ఇప్పటికే కళాశాలకు చెందిన అనేక మంది విద్యార్థులు ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీలలో ఉద్యోగాలు సాధించారని చెప్పారు. తాజాగా ఇద్దరు విద్యార్థులు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో కూడా విద్యార్థులకు మెరుగైన శిక్షణ అందించి, మరిన్ని ఉద్యోగాలు సాధించేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల ప్రెసిడెంట్ జి. సుదర్శన రెడ్డి, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్లు కే. నాగరాజ, వి. రామలక్ష్మి రెడ్డి, సృజన్ కోచింగ్ సెంటర్ నిర్వాహకులు, అధ్యాపకులు అభినందించారు.

# ఆసం మీరా కళ్యాణికు ఎంఎస్ ఎంఇ అవార్డు

**ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్ :**

2026 వికాసిత్ భారత్ అవార్డు కేంద్ర మంత్రులు ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నేషనల్ ప్రెసెంట్ చేతుల మీదుగా ప్రొద్దుటూరు వాసి ఆసం మీరా కళ్యాణి అవార్డు ఇవ్వడం జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపట్టిన వికాసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎంఎస్ ఎంఇ ఆధ్వర్యంలో ఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్ లో ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నేషనల్ చైర్మన్ సుబీర్ పాల్, నేషనల్ జనరల్ సెక్రెటరీ హేమా హెక్, ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ సందర్భంగా అన్ని రాష్ట్రాల నుంచి వచ్చిన మహిళా ప్రెసిడెంట్‌లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎంఎస్ ఎంఇ కేంద్ర మంత్రులు జితన్ రామ్ మంజి, నేషనల్‌సిఎస్‌టిచైర్మన్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు వాసి, ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎంఎస్ ఎంఇ మహిళా ప్రెసిడెంట్ ఆసం మీరా కళ్యాణి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలని సద్వినియోగం చేసుకోవాలని. మేకింగ్ ఇండియా ఎంఎస్ ఎంఇ రుణాల ద్వారా ప్రతి ఒక్క ఎస్టీ ఎస్సీబిసిమహిళలు పారిశ్రామికవేత్తలు కావాలని పిలుపునిచ్చారు.




# మరో మారు ఒలంపియాడ్ పోటీ పరీక్షల్లో సత్తా చాటిన రాజు హై స్కూల్ విద్యార్థులు



**రాజంపేట,మేజర్‌న్యూస్;** ఒలంపియాడ్ పోటీ పరీక్షలో తమకు తామే సాటి అని నిరూపిస్తున్నారు రాజు హై స్కూల్ విద్యార్థులు. మ్యాథ్స్ అయినా, సైన్స్ అయినా సబ్జెక్ట్ ఏదైనా ఒలంపియాడ్ పోటీల్లో రాజు హై స్కూల్ విద్యార్థులు మెడల్స్ సాధిస్తుండటం విశేషం. గత ఏడాది నవంబర్ 28న అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన మ్యాథ్స్ ఒలంపియాడ్ (ఐఎంఓ) పోటీ పరీక్షల ఫలితాలు తాజాగా విడుదల అయ్యాయి. ఈ ఫలితాల్లో రాజంపేట రాజు హై స్కూల్ బ్రాంచ్ –1కు చెందిన 69 మంది విద్యార్థులు , బ్రాంచ్ –2 కు చెందిన 21 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్ ఆఫ్ ఎక్సలెన్స్ ను సాధించారు. ఈ సందర్భంగా బుధవారం రాజు హై స్కూల్ మొదటి, రెండవ బ్రాంచ్ లలో మెడల్స్ సాధించిన విద్యార్థులను రాజు హై స్కూల్ సీఈఓ గుంటిమడుగు రఘురామరాజు, హెచ్ఎం వి.మోహన్ రెడ్డి, అకడమిక్ ఇంచార్జ్ ఎస్.హబీబ్, సెకండ్ బ్రాంచ్ హెచ్ఎం గోళ్ల బాలగంగాధర్, ఏఓ మల్లారెడ్డి, బ్రాంచ్ –2 లోయర్ సెక్షన్ ఇంచార్జ్ కృష్ణవేణిలుఅభినందించారు. ఈ సందర్భంగా రఘురామరాజు, మోహన్‌రెడ్డి,గోళ్ల బాలగం గాధర్, మల్లారెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలలకు చెందిన ఎక్కువమందివిద్యార్థులుఒలంపియాడ్‌పోటీ పరీక్షల్లో మెడల్స్ సాధిస్తుండటం ఎంతో ఆనం దంగా ఉందన్నారు. ఈ ఘనత మ్యాథ్స్‌లో ఎంతో ప్రతిభ గల ఉపాధ్యాయులుఅయినఅరుణాదేవి, కావ్య, సుప్రియ, సునీల్‌కుమార్‌రెడ్డి,లక్ష్మీ, జయప్రకాష్ దే అన్నారు. విద్యార్థులు ముఖ్యంగా ప్రాథమిక పాఠశాల స్థాయి నుంచి గణితం, సైన్స్ సబ్జెక్ట్ లలో పట్టు సాధిస్తే పై చదువులకు వెళ్లినప్పుడు సుల భతరంగా చదువులో రాణించగలరనితెలిపారు. అందువల్ల తమ పాఠశాల యాజమాన్యం క్లిష్టతర మైన పోటీ పరీక్షల్లో విద్యార్థులూణించేలా ప్రతిభ గల ఉపాధ్యాయులతో బోధనలు చేయిస్తుందని తెలిపారు. ఫలితాలసాధనకు విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం కూడా ఎంతో ఉందని తెలిపారు. ఈకార్యక్రమంలో బ్రాంచ్ – 1 అకడమిక్ ఇంచార్జ్ ఎస్.హబీబ్, బ్రాంచ్ –2 లోయర్‌సెక్షన్‌ఇంచార్జ్‌కృష్ణవేణి,మ్యాథ్స్ ఉపాధ్యాయులుఅరుణాదేవి,కావ్య, సుప్రియ, సునీల్ కుమార్ రెడ్డి, లక్ష్మీ, జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తాం

## ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కోటపల్లి బాబు రెడ్డి



**పీలేరు మేజర్ న్యూస్ :** పట్టణం లోని వంద పడకల ప్రభుత్వాసుపత్రిని అభివృద్ధి చేసి నిరుపేదలకు మరింత ప్రభుత్వ వైద్యం అందుబాటులో వచ్చేలా కృషి చేస్తామని ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి సలహా కమిటీ సభ్యులు కోటపల్లి బాబు రెడ్డి తెలిపారు. బుధవారం రజక కాలనిలో రూ 8లక్షలవ్యయం కాగల సీసీరోడ్డు నిర్మాణపు పనులు, ఆసుపత్రి ఆవరణలో ఐదులక్షలతొనిర్మిస్తున్న సిసిరోడ్‌నిర్మాణ పనులకు బాబు రెడ్డి,తెలుగుదేశం నేతలు భూమి పూజ నిర్వహించారు. అలాగే ప్రతి ఒక్కరు ప్రభుత్వ వైద్య సేవలను ఉపయోగించుకోవాలన్నారు .ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ చంద్రశేఖర్ ఆర్ ఎం ఓ సరస్వతి, ఆసుపత్రి సలహా కమిటీ సభ్యులు పోలిశెట్టి సురేంద్ర. వీఆర్ ఏ ఈ రామకృష్ణ నాయక్ ,దేశంనేతలు షౌకత్ అలి, దేవిరెడ్డి రమణా రెడ్డి,స్పోర్ట్స్ మల్లి, హరి,కిషోర్ నాయుడు వెంకటరత్నం, షమా లడ్డు ,రమాదేవి లక్ష్మీదేవి పాల్గొన్నారు.

# చౌటపల్లి హరిజన వాడలో జ్వరాల గుర్తింపు కార్యక్రమం



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** మండలం లోని నంది మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చౌట పల్లి హరిజన వాడ యందు ప్రతి ఇంటిని సర్వే చేసి తొట్లు, బానలు, కుండలు, పనికి రాని కూలర్స్, రోళు ,, టైర్లు, లార్వా గుర్తించి తొలగించడం జరిగిందనీ, జ్వరాలు ఉన్న నలుగురు కి రక్త నమూనాలు సేకరించి చికిత్స అందించామనీ సబ్ యూనిట్ ఆఫీసర్ మురళి తెలిపారు.... దోమల ద్వారా వ్యాపించు డెంగీ, మలేరియా, ఫైలేరియా, మెదడు వాపు చికెన్ గున్యా వ్యాధులపై ప్రజలతో ఏర్పాటు చేసి అవగహన కల్పించామని నీరు నిలువ ఉన్న చోట అబేట్ ద్రావనం తో పిచికారీ చేయించామనీ తెలిపారు ఈ కార్యక్రమం లో సబ్ యూనిట్ ఆఫీసర్ మురళి, సూపర్ వైజర్ రవీంద్రనాథ్, ఏ ఎన్ ఏమ్ లు సంధ్య, నాగమ్మ, ఎమ్. పి. హెచ్. ఏ. వెంకట సుబ్బయ్య, ఆశా వర్కర్లు శకుంతల, లక్ష్మి దేవి, వెంకట లక్ష్మి పాల్గొన్నారు

# కడప రిమ్స్‌లో కొత్త ప్రెసిడెంట్ ఎన్నిక

## కమిటీ బాధ్యతలు స్వీకారం



**కడప రిమ్స్ మేజర్ న్యూస్ :** కడప ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి రిమ్స్‌లో కాంట్రాక్ట్ ఫార్మసీ అధికారుల సంఘానికి కొత్త కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడిగా జె. సామియన్ రాజును ఎన్నుకున్నారు. కార్యదర్శిగా కే. శ్రావణ్ కుమార్, ఖజాంచిగా జి. శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరించారు. ఇక ఉపాధ్యక్షుడిగా వై. శివప్రసాద్, అసోసియేట్ అధ్యక్షురాలిగా అరుణ జ్యోతి, జాయింట్ కార్యదర్శిగా ప్రసాద్‌ను నియమించారు. సంస్థాగత కార్యదర్శులుగా శ్రీ వెంకట శివ, టి.కే. రేణుకలను ఎంపిక చేశారు. ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా చంద్రమౌళి, వెంకటేశ్వర్లు, ప్రకాశం, మల్లికార్జునలను నియమించారు. ఈ సందర్భంగా కొత్త కమిటీ సభ్యులు మాట్లాడుతూ, కడప రిమ్స్‌లో వైద్య సేవలు మరింత మెరుగ్గా అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. సిబ్బంది సమస్యల పరిష్కారం, రోగులకు మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కొత్తగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యులకు సహచర సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు

# నూతన ఆవిష్కరణలలో ప్రతిభ చూపితేనే విద్యార్థులకు భవిష్యత్తు

– మిట్స్ యూనివర్శిటీలో ఉత్సాహంగా సాగిన ఐడియాతాన్



**కురబలకోట,మేజర్‌న్యూస్** : మదనపల్లె సమీపంలో గల మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (డేటా సైన్స్) విభాగం మరియు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ తిరుపతి వారు సంయుక్తంగా ఐడియాతాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తిరుపతి,రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ హెచ్.ఆర్.పి.సిల్వియా పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి యువతలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసి వారి మేధస్సును దేశం మరియు సమాజ అభివృద్ధికి ఉపయోగ పడేలా చేయడం రతన్ టాటా ఇన్నోవేషన్ సంస్థ యొక్క ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు.ప్రస్తుతం డేటా ఇంజనీరింగ్,నైతిక ఏఐ మరియు రియల్–టైమ్ అనలిటిక్స్ వంటి రంగాలపై దృష్టి సారించి,నైపుణ్యం కలిగిన డేటా సైన్స్ నిపుణులకు డిమాండ్ పెరుగుతూనే ఉంది.సంస్థలు ఇప్పుడు పైథాన్,ఎస్.క్యూ.ఎల్ మరియు టేబుల్యు వంటి సాధనాలలో సాంకేతిక నైపుణ్యాన్ని కలిగి ఉండటమేకాకుండాబలమైనసమస్యపరిష్కారం మరియు డొమైన్ – నిర్దిష్ట జ్ఞానాన్ని కలిగి ఉన్న ప్రతిభను కోరుకుంటున్నా యన్నారు.అనంతరం రిజిస్ట్రార్ డాక్టర్ డి.ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ నేటి యువతకురతన్ టాటా ఒక గొప్ప ఆదర్శమని, కొత్తదనం,నాణ్యత మరియు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే ఉత్పత్తులను రూపొం దించడం ఆయన ప్రత్యేకత అని,ముఖ్యంగా టాటా నానో వంటి ఆవిష్కరణలు యువతకు స్ఫూర్తిని స్తాయన్నారు.ప్రతి రంగంలోనూ కొత్త ఆలోచనలు, నాణ్యమైన ఉత్పత్తులు,సరైన మార్కెటింగ్ మరియు దీర్ఘకాలిక మన్నిక వంటి అంశాలు విజయానికి కీలకమని తెలిపారు.ఈ హ్యాకథానులో విద్యార్థులు ,స్టార్టప్స్,టెక్నాలజీకి సంబంధిచిన తమ సృజనాత్మకతను,సమస్యపరిష్కారనైపుణ్యాలను ప్రదర్శించేఅవకాశాన్ని పొందారన్నారు. ముఖ్యంగా, ఆర్టిఫిషి యల్ ఇంటెలిజెన్స్ (ఏఐ),మెషీన్ లెర్నింగ్ (ఎం.ఎల్),ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటి),సైబర్ సెక్యూరిటీ,బ్లాక్‌చెయిన్‌వంటిఅత్యాధునిక సాంకేతికతలపైచర్చలు,ప్రాజెక్టులఅభివృద్ధి, ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించారు.నేటి యువత నూతన ఆవిష్కరణలలో తమ ప్రతిభను చూపితేనే భవి ష్యత్తులో ముందుకు వెళ్లే అవకాశాలు ఏర్పడతా యన్నారు. విద్యార్థులు సృజనాత్మక ఆలోచనలతో ముందుకు సాగాలనిసూచించారు.ఇందులోభాగంగా నిర్వహించిన పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీన్ స్కూల్ అఫ్ కంప్యూటింగ్ డాక్టర్ చంద్ర ప్రకాష్ గుప్తా, విభాగాధిపతి డాక్టర్ ఎస్‌కుసుమ,కన్వీనర్‌డాక్టర్‌ఎం.కిరణ్ కుమార్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




# జగన్న కాలనీ ప్రాంతంలో వజ్రప్ర హార్ నిర్వహించిన రూరల్ పోలీసులు



**గోపవరం మేజర్‌న్యూస్** : జగన్న కాలనీ ప్రాంతంలో వజ్రప్ర హార్ కార్యక్రమాన్ని రూరల్ ఎస్సై రంగారావు రూరల్ పోలీ సులు నిర్వహించారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు బుధవారం బద్వేల్ రూరల్ సర్కిల్ సీఐ కృష్ణయ్య పర్యవేక్షణలోగోపవరం గ్రామంలోనిజగన్నకాలనీ ప్రాంతంలో “వజ్రప్రహార్” కార్బన్ సెర్చింగ్ ఆపరేషన్నిర్వహించారు. . ఈ కార్యక్రమంలో బద్వేల్ అర్బన్ సిఐ రామకృష్ణ, అట్లూరు ఎస్సై సిబ్బంది పాల్గొన్నారు. ఆపరేషన్ సందర్భంగా అనుమానాస్పద వ్యక్తులను తనిఖీ చేయడం మరియు వాహనాలను చెక్ చేయడం జరిగింది. ప్రజలకు అవసరమైన సూచనలు ఇవ్వడం తో పాటు నేరాలు నివారించేందుకు అవసరమైనజాగ్రత్తలుతెలియజేయడం జరిగింది.



# రిజిస్ట్రేషన్ శాఖ ఉద్యోగ సంఘం అధ్యక్షులు రాజశేఖర్ ను గజమాలతో సత్కరించిన మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



**కడప మేజర్‌న్యూస్** : కడప స్టాంపు అండ్ రిజిస్ట్రేషన్ ఎంప్లాయ్ అసోసియేషన్‌కడప జిల్లాఅధ్యక్షులుగానియమితులైన దేవంగరాజశేఖర్‌ని బుధవారం కడపలోని వారి నివాసంలో శ్రీసాయియువజన సేవాసంఘం చైర్మన్ మలిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో నూతనగా ఎన్నికైనకడపజిల్లా స్టాంపురిజిస్ట్రే షన్ శాఖఉద్యోగసంఘం కడపజిల్లాఅధ్యక్షులు దేవంగారాజశేఖర్‌ని కలిసిదు శ్యాలవగజమాలతోఘనంగాసత్కరించి హృదయపూర్వక అభినందనలు తెలి పారు. కార్యక్రమంలోపలువురుమిత్రులు,నాయకులు,అభిమానులు పాల్గొన్నారు..

# శ్రీ వైష్ణవి సిబిఎస్ఈ పాఠశాలలో ఘనంగా లిటిల్ బర్డ్స్ ఫెస్టివల్

– కరస్పాండెంట్ డాక్టర్ ఆర్ వి రామకృష్ణ



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్** :
పోరుమామిళ్లలోని శ్రీ వైష్ణవి సీబీఎస్ఈ స్కూల్ లో లిటిల్ బర్డ్స్ ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ ఆర్ వి రామకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో నిర్వహిస్తున్న నర్సరీ నుండి 3వ తరగతి వరకు లిటిల్ బర్డ్స్ ఫెస్టివల్ కార్యక్రమం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. విద్యతో అన్ని రంగాలలో పిల్లల యొక్క సర్వతో ముఖాభివృద్ధికి వసతులను ఏర్పాటు చేసామన్నారు. ఈ సంవత్సరం అంతా లీడ్ ప్రోగ్రాం మరియు రోబోటిక్స్ మొదలగు అనేక ప్రోగ్రాములను ఇంప్లిమెంట్ చేశాము.దానికిసహకరించినవిద్యార్థులు తల్లిదండ్రులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి కళ్యాణి మాట్లాడుతూ పిల్లల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని గుర్తించి దానికి తగ్గట్టుగా విద్యార్థులను మెరుగుపరచడానికి పాఠశాల యాజమాన్యం ముందుం టుంది అన్నారు. నేటి కాలంలో విద్యార్థులు మొబైల్ ద్వారా విద్యార్థులు తప్పుదోవ పట్టే అవకాశం ఎక్కువ అవకాశాలు ఉన్నాయన్నారు. తల్లిదండ్రులు విద్యార్థుల ప్రత్యేక శ్రద్ధ వహించినట్లయితే సరైన మార్గంలో నడిపించవచ్చు అని తెలిపారు. లీడ్ ప్రోగ్రాం వలన విద్యార్థుల్లో భాషా నైపుణ్యాన్ని ఎంతో చక్కగా పెంపొందించవచ్చు అని తెలిపారు. అలాగే



తర్వాత సంవత్సరం కూడా ఇంగ్లీష్ ల్యాబ్ ను నిర్వహించి దానిద్వారా విద్యార్థులు అనర్గళంగా చదవడం,మాట్లాడడంనేర్చుకుంటారు. విద్యార్థులు తల్లిదండ్రులు సహకరించి విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడాలనిపేర్కొన్నారు.ఈకార్యక్రమంలో విద్యార్థులుఅనేకసాంస్కృతి కార్యక్రమాలు ఎంతో చక్కగా నిర్వహించారు.దీనిలో భాగంగా పాఠశాల ఇంచార్జ్ శ్రీ కేశవరాయుడు అలాగే పాఠశాల వైస్ ప్రిన్సిపల్‌శ్రీమతి నమిత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రతిభ అవార్డుకు“‘‘గ్రామీణ మహిళ ‘‘‘‘చిత్రం ఎంపిక

అవార్డు సాధించిన వైవియు విద్యార్థి పునీత్

**పెండ్లిమర్రి, మేజర్ న్యూస్** : తమిళనాడులోని శ్రీ దర్శినికలై కోడం, ఆర్ట్ కాలేజీ వారు నిర్వహించిన 21 వ జాతీయ స్థాయి చిత్రకళా పోటీలలో యోగి వేమన విశ్వవిద్యాలయం లలిత కళా విభాగంలో చదువుతున్న బి.ఎఫ్.ఏ చివరి సంవత్సర విద్యార్థి రేగులపాటి పునీత్ మెరిట్ అవార్డ్ సాధించారు. శ్రీకాకుళం పట్టణానికి చెందిన పునీత్ ఆక్రిలిక్ రంగులలో కాన్వాస్ పై చిత్రించిన “ గ్రామీణ మహిళ “చిత్రం ప్రతిభా అవార్డు కు ఎంపిక అయింది , ఈ చిత్రం ఈ నెల 29వ తేదీ నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు లలిత కళా అకాడమీ,చెన్నై ఆర్ట్ గ్యాలరీలో చిత్రకళా ప్రదర్శనలో భాగంగా ప్రదర్శిస్తారని ఆ విభాగం అధిపతి డాక్టర్ కోట మృత్యుంజయ రావు తెలిపారు. పునీత్ సాధించిన అవార్డు పట్ల విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రాజశేఖర్ బెల్లంకొండ,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పుత్తా పద్మ , ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి. శ్రీనివాస్‌లు , విభాగం అధ్యాపకులు వెంకటేష్, చినరాయుడు, ఈరప్ప , వాసవి, చంటి సూరిలు విద్యార్థులను అభినందించారు..





# హెచ్‌పివి టీకా మహిళలకు ఆరోగ్య భద్రత

- టీకాతో గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణ
- తొట్టిగారిపల్లె వైద్యశాలలో నేడు టీకాలు



**బద్వేల్ మేజర్‌న్యూస్** : హెచ్‌పివి టీకా తో మహిళలకు గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణ భవిష్యత్తులో రాకుండా ఉండేందుకు ఉపయో గపడు తుంద న్నారు గురువారం నాడు టీకాలు వేయడం జరుగుతుందని, 14 నుండి 15 సంవత్సరాల బాలికలు ఈఅవకాశాన్ని ఉపయో గించుకోవాలని, తొట్టిగారిపల్లె వైద్యాధికారి రాజేష్ కుమార్ అన్నారు. బద్వేల్ మండలంలో, లక్ష్మీపాలెం హై స్కూలులో,బుధవారంవిద్యార్థినులు, వారి తల్లిదండ్రులతో సమావేశం జరిగింది. ఈ టీకా వల్ల భవిష్యత్తులో క్యాన్సర్ వచ్చే అవకాశం లేదని, వైద్య బృందం వారికి అవగాహన కల్పించారు. అలాగే తల్లిదండ్రులు అడిగిన ప్రశ్నలపై వారికి సమాధానం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారులురాజేష కుమార్ ,వినయ్ కుమార్లు మాట్లాడుతూ, ఈ టీకా మహిళలకు ఒక వరం లాంటిదన్నారు. అర్హత కలిగిన ప్రతి బాలికటీకాను వేయించుకోవాలన్నారు. ఈ టీకా వల్ల ఎలాంటి భయాందోళనలు చెంద వద్దన్నారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ బి వెంగయ్య మాట్లాడుతూ, ఈ టీకాను గురు ,మంగళవారం తొట్టిగారి పల్లెలో, ఉదయం 9 గంటలకు వైద్యుని పర్యవేక్షణలో వేయడం జరుగుతుందన్నారు. ఈ టీకా ను వేయించుకోవాలన్నా, వారు తప్పక ఆధార్ కార్డును వెంట తీసుకొని రావాలన్నారు. ఈ టీకాలు వేయి ంచుకొని సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ భారతి, హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్ధన్ రావు, వైద్య సిబ్బంది సి హెచ్ ఓ శిరీష,ఏఎన్ఎం నాగలక్ష్మి, లక్ష్మీనారాయణమ్మ, ఆశ ఈశ్వరమ్మ , ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# ఆర్డీవోను మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపల్ కమిషనర్

**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల పురపాలకసంఘం ప్రత్యేక అధికారిగా పులివెందుల ఆర్‌డిఓ.చెన్నయ్యని ప్రభుత్వం నియమించిన సం దర్భంగా మున్సిపల్‌ఇంచార్జి కమిషనర్ ముని కుమార్,మేనేజర్ సతీష్ కమలాకర్,టౌన్ ప్లానింగ్ అధికారి అజయ్ కుమార్,మున్సిపల్ ఇంజినీర్, ఇతర అధికారులు మర్యాద పూర్వకంగా కలిసి పూల కుండి,శాలువాతో సత్కరించడం జరిగినది.



## నీటిపారుదల పద్ధతులపై అవగాహన




**పులివెందుల మేజర్‌న్యూస్:** పట్టణంలోని బెస్తవారిపల్లె గ్రామ సమీపంలో ఉన్నగురుకులపాఠశాలలోనివిద్యార్థులకునీటిపారుదల పద్ధతులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వనం మనం కార్యక్రమంలో భాగంగా నర్సరీలో మొక్కలు నాటడం వాటి సంరక్షణ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు సందర్భంగా శిక్షకురాలు వనజ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నర్సరీలో ఉపయోగించే ఉపకరణాలు నాటడంలో అనుసరించే పద్ధతులు గురించి విద్యార్థులకు వివరించారు ఎక్స్పోజర్ విసిట్ విద్యార్థులకు ఆచరణాత్మక జ్ఞానం పర్యావరణ పై అవగాహన కల్పించడం జరిగింది అన్నారు విద్యార్థులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## చియ్యవరం గ్రామ ప్రజలకు అవగాహన సదస్సు



**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు మండలం చియ్యవరం గ్రామంలో అర్బన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సి చంద్రశేఖర్ స్థానిక మండల పరిధిలోని చియ్యవరం వడ్డేపల్లి గ్రామాన్ని సందర్శించి సదర గ్రామ ప్రజలతో మీటింగ్ ఏర్పాటు చేసి వారికి చిన్న పిల్లల మహిళల భద్రత విషయాలపై అవగాహనను కల్పించారు. గ్రామంలోని సమస్యలు, గంజా గురించి విచారించి, అనంతరం సి.సి. కెమెరాల అమర్చుకోవడం వలన కలిగే ప్రయోజనాలు, వేసవి కాలం అయినందున ఒంటరిగా మిద్దెలపై పనుకో రాదని ఇంటికి తాళాలు వేయకుండా ఎక్కడికి వెళ్ళరాదని మొదలగు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలతో పాటు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు సామాజిక తనిఖీ బహిరంగ సమావేశం

**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 20వ విడతసామాజిక తనిఖీ బహిరంగ సమావేశం నేడు గురువారం సంబేపల్లి ఎంపీడీవో కార్యాలయం నందు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సునీల్ కుమార్ ఏపీఓ రెడ్డి జవహర్ తెలిపారు. 2024 -2025 సంవత్సరం ఏడాది పాటు జరిగిన పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులసమక్షంలో ఓపెన్‌ఫోరంనిర్వహిస్తున్నట్లు తెలిపారు. నవంబర్ 26తేదీ2025నుండి ఫిబ్రవరి5 2026వ తేదీ వరకు మండలం లోని 17 గ్రామపంచాయతీలలోఇంటింటికి వెళ్లిక్షేత్రస్థాయిలో పనులను పరిశీలించి20 విడత సామాజిక తనిఖీ నిర్వహించినట్లు తెలిపారు. బహిరంగ సమావేశానికి 17గ్రామపంచాయతీలప్రజాప్రతినిధులు తప్పకహాజరుకావాలని తెలియజేశారు. ఏడాది పాటు జరిగిన పనులు, గృహ నిర్మాణాలపై చర్చిస్తారని తెలిపారు.

## కేఓఆర్‌ఎం అధ్యాపకుడికి డాక్టరేట్



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** కందుల ఓబులరెడ్డి మెమోరియల్ (కేఓఆర్ఎం) ఇంజినీరింగ్ కళాశాలలో ఇంగ్లీష్ విభాగంలో పనిచేస్తున్న ఎ.వి. రమేష్ బాబుకు కుప్పంలో ఉన్న ద్రావిడ విశ్వవిద్యాలయం ఇంగ్లీష్ విభాగంలో పిహెచ్‌డీ ప్రదానం చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. సిద్దేశ్వరరావు తెలిపారు. మంగళవారం కళాశాలలో నిర్వ హించిన ప్రత్యేక కార్యక్రమంలో కళాశాల యాజ మాన్యం, సెక్రటరీ కరస్పాండెంట్ లిఖితరెడ్డి రమేష్ బాబును శాలువా కప్పి సత్కరిం చారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ డాక్టర్ ఎస్. శ్రీరాములు పర్యవేక్షణలో తన పరిశోధనను పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రిన్సిపల్ సిద్దేశ్వరరావు మాట్లాడుతూ నూతన విద్యా విధానం ప్రకారం ఇంజినీరింగ్ కళాశాలలలో అధ్యాపక వృత్తికి పిహెచ్‌డీ అర్హతను కేంద్ర ప్రభుత్వం ప్రామాణికంగా నిర్ణయించినట్లు చెప్పారు. దీనిని దృష్టిలో ఉంచు కొని యువ అధ్యాపకులు కూడా పిహెచ్‌డీ పూర్తి చేయాలని సూచించారు.

# ప్రభుత్వ బడిలోనే పిల్లలను చేర్పించండి

- నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలల్లోనే సాధ్యం
- ఉపాధ్యాయుల పనితీరు అభినందనీయం
- ఇ.తంబళ్లపల్లె పాఠశాల వార్షికోత్సవంలో ఏఐఎఫ్ఇటిఓ జాతీయకార్యదర్శి పి.రమణారెడ్డి, హెచ్ఎం జె.మెర్సీ మాలిని



**కలసపాడు మేజర్‌న్యూస్ :** పిల్లల సర్వతో ముఖాభివృద్ధికి కావలసిన నాణ్యమైన విద్య లభించే ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్చి,వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని ఏఐఎఫ్ ఇటిఓ(ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ ఎలిమెంటరీ టీచర్స్ ఆర్గనైజేషన్)జాతీయ కార్యదర్శి పి. రమణారెడ్డి,క్లస్టర్ ప్రధానోపాధ్యాయురాలు జె.మెర్సీ మాలిని పేర్కొన్నారు. బుధవారం ఎగువ తంబళ్లపల్లెలోని మండలపరిషత్ ఆదర్శప్రాథమిక పాఠశాల యాభై ఒకటవ వార్షికోత్సవ వేడుకలు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్.రవివిజయ క్రీస్తుదారి అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం అయినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రమణారెడ్డి,మెర్సీమాలిని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం అనేక రకాల మౌలిక సదుపాయాలతో పాటు,నాణ్యమైన పాఠ్య పుస్తకాలు,వర్క్ బుక్ లు,బ్యాగు,బూట్లు యూనిఫామ్, ఆటవస్తువులు, బోధనోపకరణాలు, గుడ్డు, చిక్కి, రాగిజావాలతోపాటు, రోజుకొక మెనూతో సన్నబియ్యంతో కూడిన మధ్యాహ్న భోజనం,తల్లికి వందనం లాంటి ఎన్నో సౌకర్యాలను సమకూరుస్తుందన్నారు. అన్ని అర్హతలు కలిగిన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే ఉంటారన్నారు. చదువుతోపాటునైతికవిలువలు, క్రమశిక్షణ, పెద్దలపట్ల గౌరవభావం,జీవితంలో మెలకువలు ఇవన్నీ ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే నేర్పుతారన్నారు. ఇన్ని విధాలుగా ప్రయోజనాలు ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలను పంపి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనన్నారు. గ్రామంలోని దాతలు విద్యావంతులు పాఠశాల అభివృద్ధికి సహకరించాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవి విజయక్రీస్తుదారి, ఉపాధ్యాయులు వెంకటేశ్వరరెడ్డి, రమణారెడ్డి,పార్వతిలు మాట్లాడుతూ మీపిల్లలను మా ప్రభుత్వ బడిలో చేర్చండి,వారికి చదువు చెప్పే బాధ్యత మాది. వారికి చదువు రాకపోతే మమ్ములను నిలదీయండి. ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల్లో చదివే పిల్లలకు ఏమాత్రం తీసిపోకుండా వారి కంటే మెరుగ్గా విద్యా బోధన గావించి,మీ పిల్లలను తీర్చిదిద్దుతామన్నారు. మాపై నమ్మకం ఉంచి మీ పిల్లలను మన ఊరి బడిలోనే చేర్చి,మన ఊరి బడిని బలోపేతం చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన దాత ఎన్.వెంకటేశ్వర ఆచారి పాఠశాలకు సౌండ్ సిస్టం మరియు ప్రింటర్ విరాళంగా అందజేయడం అయినది. భవిష్యత్తులో కూడా పాఠశాలకు మరింత సహకారం అందిస్తానని ఆయన చెప్పారు. తదనంతరం ప్రభుత్వ బడిలోనే పిల్లలను చేర్చండి అంటూ కరపత్రాలను ఆవిష్కరించారు. విద్యార్థులచే పలు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు విద్యార్థుల ప్రతిభను ప్రదర్శించే కొన్ని అభ్యసన కృత్యాలు చేయించడం అయినది. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీచైర్మన్‌సుభాషిని,ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణమ్మ,రామకృష్ణారెడ్డి,వీరారెడ్డి,గ్రామ పెద్దలు, దాతలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## శ్రీ హరి డిగ్రీ కళాశాలలో కుటుంబ విలువలపై అవగాహన




**కడప రిమ్స్ మేజర్ న్యూస్ :** జిల్లా మహిళా, శిశు సంక్షేమ,సాధికారిత అధికారిణి శ్రీమతి పి. రమాదేవి గారి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వారి అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో భాగంగా అనగా 11.03.2026 కుటుంబ విలువలు ,వివాహానికి ముందు కౌన్సెలింగ్‌పైన శ్రీ హరి డిగ్రీ కళాశాల, కడప నందు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ శ్రీమతి ఎన్.అశ్వనిమాట్లాడుతూ నేటిసమాజంలో కుటుంబ విలువలు తగ్గిపోతున్నాయి అని మహిళలు- పురుషులు ఇద్దరు కుటుంబ విలువల పై అవగాహన పెంచుకొని ఆదర్శవంతమైన జీవన విధా న్నాని అలవారుచుకోవాలని, భారతదేశ కుటుంబ వ్యవస్థను కపాడాలని విద్యార్థిలకి వివరించారు. అదేవిధముగా జ్యోతి డబ్ల్యు ఎస్ ఐ మాట్లాడుతూ వన్ స్టాప్ సెంటర్‌లో అందించే సేవలు, 181 ఉమెన్ హెల్ప్ లైన్, 112 హెల్ప్ లైన్, 100 పోలీస్ హెల్ప్ లైన్, 1098 చైల్డ్ హెల్ప్ లైన్, పిఓసిఎస్ఓచట్టమువ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో కలశాల ప్రిన్సిపాల్ కేశవరెడ్డి కామర్స్ అధ్యాపకులు చంద్ర శేఖర్, గంగాధర్ విధ్యార్థులు పాల్గొనడం జరిగినది.



## పెండింగ్‌లో ఉన్న పక్కా ఇళ్లను వెంటనే పూర్తి చేయాలి

- హౌసింగ్ ఏ ఈ చంద్రశేఖర్ రెడ్డి



**కలికిరి మేజర్‌న్యూస్ :** మండలంలో పెండింగ్ లో ఉన్న పక్కా ఇండ్ల ను వెంటనే పూర్తి చేయాలని హౌసింగ్ ఏఈ చంద్రశేఖర్ రెడ్డి లబ్ధిదారులకు సూచించారు. గతం లో ఇండ్లు మంజూరై ఇప్పటి వరకు పునాది స్థాయి మరియు గోడల స్థాయి లో ఉన్న లబ్ధిదారులకు బుధవారం ఎం.పీ.డీ.వో సమావేశ మందిరంలో లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వము ఈ ఉగాదికి రెండు లక్షల ఇండ్లకు గృహప్రవేశములు చేయవలసినదిగా ఆదేశించిందని అందులో భాగంగా బిల్ నుండి ఆర్సి వరకు ఉన్న అలాగే ఎస్సీ బీసీ లకు50,000/-అలాగేఎస్టీలకు 75,000/- అదనంగా ప్రభుత్వం ఇస్తున్నదని, మంజూరు చేసిన ఇండ్లను లబ్ధిదారులు వెంటనే పూర్తి చేయవలె నని లేనియెడల రాబోయే కాలంలో మీ పేరిట మంజూరైన ఇంటి స్థలము ను ఇంటిని రద్దు పరచుటకుగానుపై అధికారులకు సిఫార్సు చేయ డము జరుగుతుంది అని తెలియజేశారు. కావున లబ్ధిదారులు అందరూ సకాలములో ఇండ్లను పూర్తి చేసుకొనవలసిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ కె. రమేష్ రెడ్డి ఎం.పీ.డీ.వో భాను మూర్తి రావు, హౌసింగ్‌డి.ఇ.రమణయ్య,సంబందిత ఇంజనీరింగ్ అసిస్టెంట్లు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికుల పక్షపాతి పలిశెట్టి దామోదర్ రావు

- ఆర్టీసీ 1,2 డిపోల ఈయు గౌరవాధ్యక్షులు నాగూర్ వలి ప్రశంసలు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మరియు ఏపీ జేఏసీ అమరావతి జనరల్ సెక్రటరీ పలిశెట్టి దామోదర్ రావు ఆర్టీసీ కార్మికుల పక్షపాతి అని ఆర్టీసీ 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు నాగూర్ వలి (షో ఆఫ్ శీనా) ప్రశంసించారు. బుధవారం దామోదర్ రావు జన్మదిన వేడుకలు మదనపల్లి 1,2 డిపోల వద్ద ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు సీఏ బాబు,మదనపల్లి వన్‌డిపో జాయింట్ సెక్రటరీ బి.మధు ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మదనపల్లి వన్ అండ్ టు డిపోల గౌరవాధ్యక్షులు నాగూర్ వలి మరియు ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎన్.వి కుమార్ హాజరయ్యారు. ఇందులో భాగంగా ఆర్టీసీ కార్మికుల సమక్షంలో కేక్ కట్ చేసి దామోదర్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఈ వేడుకలకు హాజరైన సిబ్బందికి ఎంప్లాయిస్ యూనియన్ లోగోతో రూపొందించిన కీచైన్లు పంపిణీ చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా నాగూర్ మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల శ్రేయస్సు కోసం దామోదర్ రావు చిత్తశుద్ధితో పనిచేస్తు న్నారని,కార్మికుల డిమాండ్ల సాధనకై ఆయన అలుపెరుగని కృషి చేస్తున్నారని కొనియాడారు. ఆయన సారథ్యంలో ఎంప్లాయిస్ యూనియన్ మరింత బలంగా రూపుదిద్దుకుంటోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నిరంతరం ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి పరితపించే దామోదర్ రావు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులోఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ వి.ఎస్ ఆలీ,మదనపల్లి టూ డిపో సెక్రటరీ పూల శ్రీనివాసులు,ఏడిసి బేగ్,ఏడి సివీఆర్ మూర్తి, డి.నాగేంద్ర,నాగేశ్వర,చరణ్ సింగ్,ఎల్లప్ప , హుస్సేన్, రాజశేఖర్లతో పాటు దాదాపు 60 మందిపైగా యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## టిడిపి ఎన్ఆర్ఐ కార్యాలయంలో ఇఫ్తార్ విందు



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** నగరంలోని దేవుని కడప రోడ్ లో ఉన్న తెలుగుదేశం పార్టీ ఎన్ ఆర్ ఐ విభాగం కార్యాలయంలో ఎన్ ఆర్ ఐ తెలుగుదేశం పార్టీ కువైట్ ఉపాధ్యక్షుడు షేక్ రహమతుల్లా ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు ఇవ్వడం ఎంతో పుణ్యకార్యం అన్నారు. పవిత్రమైన రంజాన్ మాసం మొత్తం ఇఫ్తార్ విందు ఇవ్వడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఇఫ్తార్ విందుకు హాజరైన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్లు వితరణ



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలోని స్థానిక ఆదర్శ పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు ఎమ్మార్వో ప్రదీప్ కుమార్ వారి సతీమణి తేజస్విని చేతుల మీదుగా పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే తల్లిదండ్రుల పట్ల, గురువులపట్ల,పెద్దలపట్ల వినయవిధేయతలుఅలవర్చుకొని, మెరుగైన విజ్ఞానంతో ఉన్నత విద్య కొనసాగించాలని పరీక్షలు బాగా రాసి మంచి ఉత్తీర్ణత సాధించి తద్వారా తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు, గ్రామానికి మంచిపేరుతీసుకురావాలని,క్రమశిక్షణవిద్యనభ్యసించినపుడేఉన్నత శిఖరాలకు చేరుకుంటారన్నారని,ఆ దిశగా మీరు పయనించాలని విద్యార్థులకు దిశా నిర్దేశంచేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కవిత,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## హెచ్ పివి వ్యాక్సిన్‌పై అవగాహన

– వైద్యులు డా.పృధ్వీకుమార్ రెడ్డి, డా.శాంతి సుశేన్



**వేంపల్లె మేజర్‌న్యూస్:** హెచ్ పివి వ్యాక్సిన్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తాళ్లపల్లి పిహెచ్సి వైద్యులు డా. శాంతి సుశేన్, డా.పృధ్వీకుమార్ రెడ్డి లు వెల్లడించారు. బుధవారం మండల పరిధిలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల, జడ్పీ ఉర్దూ ఉన్నత పాఠశాల, మైనారిటీ గురుకుల పాఠశాల విధ్యార్థులకు, తల్లిదండ్రులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భాశయ క్యాన్సర్, ఇతరత్రా క్యాన్సర్ లను నివారించే అత్యంత ప్రభావంతమైన హెచ్ పివి వ్యాక్సిన్ అని అన్నారు. 9-14 ఏళ్ల బాలికలకు ఉత్తమ ఫలితాలు ఇస్తుందని, జననేంద్రియ మొటిమలను కూడా తగ్గిస్తుందని, ఈనెల 12న తాళ్లపల్లి పిహెచ్సిలో హెచ్ పివి వ్యాక్సిన్‌వేసిదృవీకరణ పత్రాలుఅందజేయనున్నట్లుతెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ఎం లు, హెల్త్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు టెన్త్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరచాలి

డిడిఈఓ లోకేశ్వర్ రెడ్డి



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలోని కోసువారిపల్లి జడ్పీ హైస్కూల్‌ను బుధవారం డిడిఈఓ లోకేశ్వర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారి విద్యా ప్రమాణాలను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. టెన్త్ విద్యార్థులు రాబోయే పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనపర్చాలని డివిజనల్ డిప్యూటీ విద్యాశాఖ అధికారి లోకేశ్వర్ రెడ్డి సూచించారు. టెన్త్ విద్యార్థులు ఒత్తిడికి లోను కాకుండా పట్టుదల సడలకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి ఉత్తమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా 9వ తరగతి విద్యార్థులకు బ్రిడ్జి కోర్స్‌కు సంబంధించిన విషయాలు తెలియజేశారు. పాఠశాల హెడ్ మాస్టర్ తో పాటు అధ్యాపక బృందం టెన్త్ విద్యార్థుల విద్యా ప్రమాణాలపై దృష్టి సారించి వారి సమస్యలను పరిష్కరించి ఉత్తమ ఫలితాలు సాధనకు సహకరించాలన్నారు. ఆయన వెంట హెడ్మాస్టర్ నందకుమార్ మరియు అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో విద్యాసామాగ్రి వితరణ



**రాయచోటి ప్రతినిధి మేజర్‌న్యూస్ :** ఈనెల 16వ తేదీ నుంచి జరగబోయే పదో తరగతి పరీక్షలను దృష్టిలో పెట్టుకుని లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో దాత క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ పి ఎస్ హరినాథ రెడ్డి సహకారంతో లక్కిరెడ్డిపల్లి మండలం దేవలంపల్లి జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు ప్యాడులు మరియు పెన్నులను అందించడం జరిగిందని అధ్యక్షులు లయన్ శ్యామ్ తెలియజేశారు. అనంతరం దాత లయన్ పి ఎస్ హరినాద్ రెడ్డి మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు ఒత్తిడికి లోను కాకుండా పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు సాధించి పాఠశాలకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రీజన్ చైర్మన్ లయన్ మహమ్మద్ కోశాధికారి లయన్ మనోహర్ రాజు, పాఠశాల పిడి రెడ్డయ్య మరియు హరి పాపులర్ షూ కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు

## పెనగలూరు ఆలయాల్లో దాతలకు ఎలాంటి హక్కులు అధికారాలు ఉండవు



**పెనగలూరు మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలం పెనగలూరు గ్రామం ఆలయాలకు ప్రసిద్ధి ఈ గ్రామంలో శ్రీ సంతాన వేణుగోపాలస్వామిఆలయం శ్రీనయనదీశ్వర స్వామి ఆలయం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయం కాశీనాయన ఆలయం సద్గురు సాయినాథ్ ఆలయం శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంకలదు ఇవన్నీ ఓకే ధర్మకర్త ఆధ్వర్యంలో విశిష్ట ఉత్సవాలు జరుగుతున్నవి ఈ ఆలయ నిర్వహణ మొత్తం పెనగలూరు గ్రామప్రజలు భరించుచున్నారు పైన పేర్కొబడిన ఆలయాలపై అధికారమంతా పెనగలూరు గ్రామ ప్రజలకు మాత్రమే దాతలు ఎవరికి కూడా ఎలాంటి హక్కులు అధికారాలు ఉండవని పెనగలూరు గ్రామ ప్రజలు తెలియజేశారు

## జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన




**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, బద్వేల్‌లోని అటల్ టింకరింగ్ ల్యాబ్‌లో మార్చి 9, 10, 11 తేదీలలో మూడు రోజుల పాటు వైజ్ఞానిక ప్రదర్శన (బూట్ క్యాంప్) విజయవంతంగా నిర్వహించామని వారు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆవిష్కరణా దృక్పథం మరియు శాస్త్రీయ ఆలోచనలను పెంపొం దించే లక్ష్యంతో వివిధ రకాల సైన్స్ నమూనాలను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ మూడు రోజుల కార్యక్రమంలో భాగంగా చివరి రోజు (11-03-2026) విద్యార్థులు రూపొందించిన సైన్స్ ఎగ్జిబిట్స్‌ను జిల్లా సైన్స్ ఆఫీసర్ ఎబినేజర్ పరిశీలించారు. విద్యార్థులు తయారు చేసిన నమూనాలను ఆయన ఆసక్తిగా వీక్షించి, వాటి ప్రత్యేకతలను తెలుసుకున్నారు. అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు ఆయన బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. వెంకట సుబ్బారెడ్డి, సైన్స్ ఉపాధ్యాయుడువెంకటసుబ్బయ్య,ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు రామచంద్రారెడ్డి, అలాగే అటల్ ల్యాబ్ మెంటార్లు సునీత్, వాసుదేవ రెడ్డి, అక్షయ్ కుమార్ పాల్గొని విద్యార్థులను ప్రోత్సహిం చారు. పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించడంఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## జనసేన సభ్యత్వ కార్యక్రమం పొడిగింపు

**ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్:** జనసేన పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని పొడిగి ంచడం జరిగిందని జనసేన పార్టీ నాయకులు మాదాసు మురళి పేర్కొన్నారు. బుధవారం జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీకి సంబంధించిన సభ్యత్వ నమోదు మార్చి 17 వరకు పార్టీ నాయకత్వం పొడిగించడం జరిగిందని ప్రతి ఒక్కరూ సభ్యత్వని నమోదు చేసుకోవాలని కోరారు రాష్ట్రంలోనే మొదటి స్థానంలో మన ప్రొద్దుటూరు నియోజకవర్గం నిల పాలని ఆయన కోరారు. ఈ సభ్యత్వం చేసు కోవడం వలన సభ్యులకి సాధారణ మరణం జరిగితే లక్ష రూపాయలు,యాక్సిడెంట్లురూపంగా అంగవైకల్యం చెందుతే రెండున్నర లక్ష, ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ రూపంలో మరణిస్తే 5 లక్షల రూపాయలు వచ్చేవిధంగా బీమా చేయి ంచి వారి కుటుంబానికి ఆసరాగా నిలబడుతుందని తెలిపారు. సభ్యత్వాన్ని నందిని క్లాత్ మార్కెట్ లోగల జనసేన పార్టీ కార్యాలయంలో నిరంతరం జరుగుతుందని దీనినిసద్వినియోగంచేసుకోవాలని ఆయన కోరారు. రాష్ట్రంలో ఏ నాయకుడు చేయని విధంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సేవలు అందిస్తున్నారని మరిన్ని సేవలు చేసే దానికి మనము చేసుకున్న




పార్టీ సభ్యత్వంతోనేఆయనకుసహకారం అందించినట్లు అవుతుం దన్నారు. ప్రస్తుత తరుణంలో పవన్ కళ్యాణ్ నాయకత్వం బలపరిస్తే రాష్ట్రం మరింత అభివృద్ధిషగాపయనిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జన సైనికులు అల్లం చంద్రశేఖర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## 33 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు భూమిపూజ

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్;** నియోజకవర్గ పరిధిలోని గోపవరం పంచాయితీ, గోపవరం గ్రామంలో బుధవారం 18లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్డు, శ్రీనివాస పురం స్కాలర్స్ హైస్కూల్ వెనక వైపు నుండి హైస్కూల్ ప్రక్కన వరకు ఇరువైపుల 15లక్షల రూపాయల నిధులతో కాలువల పనులను ప్రారంభించుటకు నిర్వహించినభూమిపూజ కార్యక్రమంలోటిడిపిరాష్ట్ర కార్యదర్శి నంద్యాలకొండారెడ్డి, మాజీఎమ్మెల్సీటిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్‌బచ్చలపుల్లయ్య,మాజీయంపిపి నంద్యాల రాఘవరెడ్డి, యువనాయకుడు బచ్చల వీరప్రతాప్ పాల్గొన్నారు. ఈఓఆర్డీ రామాంజనేయులు, మార్కెట్‌యార్డు వైస్‌ఛైర్మన్‌పట్నం లక్ష్మణ్,నాయకులు ద్వారాకచర్ల రాఘవరెడ్డి, మాజీ కౌన్సిలర్ తాటి శ్రీనివాసులు యాదవ్, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అత్యాధునిక సౌకర్యాలతో పల్స్ హాస్పిటల్ ప్రారంభం



**కడప క్రైమ్ మేజర్ న్యూస్ :** కడప నగరంలో ఎక్కడలేని విధంగా అన్ని విభాగాలు ఒకే దగ్గర గల అత్యాధునిక 100 పడగల హాస్పిటల్ ను మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సతీమణి వైయస్ భారతి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆమె చేతుల మీదుగా బుధవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వైయస్ భారతి మాట్లాడుతూ కడప నగరంలో అత్యాధునిక సౌకర్యాలతో వంద పడకల ఆసుపత్రిని ప్రారంభించడం తనకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. అన్ని రకాల వైద్య సేవలు ఒకే చోట అందుబాటులోకి ఉండడం శుభ పరిణామం అని అన్నారు. అనంతరం డాక్టర్ వంశీధర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కడపలో 2017 సంవత్సరంలో మొట్టమొదటిసారిగా సర్జరీస్ మొదలుపెట్టడం జరిగిందని తెలిపారు. కొత్తగా ప్రారంభించిన పల్స్ హాస్పిటల్ నందు గుండెకు సంబంధించిన ఆపరేషన్లుమొట్టమొదటిసారిగా అత్యాధునిక వైద్య పరికరాలతో చేయడము జరుగుతుందని అన్నారు. అదే విధంగా అన్ని విభాగల వైద్య సేవలు పల్స్ హాస్పిటల్ లో అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. న్యూరో సర్జన్, జనరల్ సర్జన్ మొట్టమొదటిసారిగా పల్స్ హాస్పిటల్ లో ప్రవేశపెట్టడం జరిగింది తెలిపారు. అన్ని రకాల వ్యాధులకు సంబంధించి చికిత్సను అందించేందుకు పల్స్ హాస్పిటల్ కడపలోనే పెట్టడంచాలాసంతోషకరంగాఉందన్నారు. పాయిజన్ వాళ్లకి డయాలసిస్ చేయడము వెరీ క్రిటికల్ సంబంధించి అడ్వాన్స్ టెక్నాలజీతో వ్యాధులను గుర్తించడం జరుగుతుందని వెనువెంటనే చికిత్స కూడా చేయబడుతుందని అన్నారు. ఆర్తో కు సంబంధించి డాక్టర్ వింధ్య, గైనకాలజిస్ట్ డాక్టర్ అనురాధ వీరిద్దరూ 30 సంవత్సరాల అనుభవం ఉన్నవారని తెలిపారు. డాక్టర్ బ్రహ్మ మహేశ్వర్





రెడ్డి, న్యూరో సర్జన్ పి సాయికిరణ్, జనరల్ సర్జన్ టీవీ రవి కుమార్, మా పల్స్ హాస్పిటల్‌లో అన్ని సమయాలలో అందుబాటులో ఉంటారని ఈ అవకాశాన్ని కడప ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కడపలో ఎక్కడలేని విధంగా ఒకేచోట 100పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయడం జరిగింది. 1అత్యాధునికసదుపాయా లతో అత్యవసర పరిస్థితికి సిద్ధంగా ఉన్న ఆసుపత్రి మన పల్స్‌హాస్పిటల్‌మనకడపలోఉండడంమన అదృష్టం అని డాక్టర్ వంశీధర్ పేర్కొన్నారు. హాస్పిటల్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా డాక్టర్ వంశీధర్ ధన్యవా దాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి, వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపముఖ్యమంత్రి అంజాద్ భాష. తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి, డాక్టర్ దినేష్, వైఎస్ ప్రతాప్ రెడ్డి, వైయస్ మనోహర్ రెడ్డి, టిడిపి నాయకులు, బిజెపినాయకులు, నగరంలోని పెద్ద ఎత్తున డాక్టర్స్ ,శ్రేయోభిలాషులు,మిత్రులు, పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ సంక్షోభం కష్టాల్లో రైతాంగం

**పులివెందుల మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం కీలక స్థానం కలిగి ఉంది. రాష్ట్రంలోని గ్రామీణ జనాభాలో ఎక్కువ మంది రైతులు లేదా వ్యవసాయ కార్మికులుగా జీవనం సాగిస్తున్నారు. వ్యవసాయం కేవలం ఆర్థిక కార్యకలాపం మాత్రమే కాకుండా గ్రామీణ సమాజ జీవన విధానానికి కూడా మూలాధారం. అయితే ఇటీవల కాలంలో వ్యవసాయం అనేక సమస్యలను ఎదుర్కొంటూ సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొంటోంది.ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో పెరుగుతున్న సాగు ఖర్చులు ఒకటి. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, డీజిల్, కార్మికుల వేతనాలు వంటి అంశాలు ప్రతి ఏడాది పెరుగుతూనే ఉన్నాయి. చిన్న మరియు మధ్య తరహా రైతులకు ఈ ఖర్చులు భరించడం కష్టంగా మారుతోంది.వ్యవసాయంచేయడానికి అవసరమైన పెట్టుబడుల కోసం చాలా మంది రైతులు బ్యాంకులు లేదా ప్రైవేట్ వ్యక్తుల నుంచి అప్పులు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.ఇక వాతావరణ పరిస్థితుల మార్పు కూడా వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఎప్పటికప్పుడు మారుతున్న వర్షపాతం పరిస్థితులు రైతులకు అనిశ్చితిని కలిగిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో వర్షాభావం కారణంగా పంటలు ఎండిపోతుంటే,



మరికొన్ని ప్రాంతాల్లో అకాల వర్షాలు లేదా వరదల వల్ల పంటలు నష్టపోతు న్నాయి. వాతావరణ మార్పులకు తగిన విధంగా రైతులకు సాంకేతిక సహాయం మరియు ముందస్తు సూచనలు అందించడంలో లోపాలు ఉన్నాయని నిపుణులు సూచిస్తున్నారు.మార్కెట్ వ్యవస్థలో ఉన్న సమస్యలు కూడా రైతులను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. రైతులు పండించిన పంటలకు సరైన ధరలులభించకపోవడం పెద్ద సమస్యగా మారింది. ప్రభుత్వం కనీస మద్దతు ధరలను ప్రకటిం చినప్పటికీ, అవి చాలా సందర్భాల్లో రైతులకు అందడం లేదు. మధ్యవర్తుల ఆధిపత్యం కారణంగా రైతులు తమ పంటలను తక్కువ ధరలకు అమ్ముకోవాల్సిన పరిస్థితి వస్తోంది. దీనివల్ల రైతులకు సరైన ఆదాయం లభించడం లేదు.ఇంకా ఒక ముఖ్యమైన సమస్యఅప్పుల భారము. సాగు ఖర్చులు పెరగడం, పంటలు విఫలమవడం, మార్కెట్ ధరలు తగ్గడం వంటి కారణాలతో రైతులు తీసుకున్న అప్పులను తిరిగి చెల్లించడం కష్టమవుతోంది. దీనివల్ల రైతులు ఆర్థికంగా మరియు మానసికంగా తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఈ సమస్య కుటుంబాల జీవన స్థితిపై కూడా ప్రభావం చూపుతోంది.ఈ పరిస్థితుల్లో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి ప్రభుత్వాలు సమగ్ర చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. సాగుకు అవసరమైన సబ్సిడీలు పెంచడం, నీటి వనరులను అభివృద్ధిచేయడం,మార్కెట్‌వ్యవస్థను పారదర్శకంగా మార్చడం, రైతులకు సాంకేతిక పరిజ్ఞానం అందించడంవంటి చర్యలు తీసుకుంటే వ్యవసాయ రంగంకొంత వరకు బలోపేతం అవుతుంది. మొత్తానికి వ్యవసాయం బలంగా ఉంటేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కూడా బలంగాఉంటుంది. రైతు సంక్షేమం దేశ అభివృద్ధికి మూలం. అందువల్ల రైతులసమస్యలనుసమగ్రంగాపరిష్కరించడం సమాజంప్రభుత్వాల ప్రధాన బాధ్యతగా భావించాలి.

# హెల్మెట్ ధరించండి ప్రాణం విలువ తెలుసుకోండి

▪ ఇస్తానుసారంగా వ్యవహరిస్తే మూల్యం చెల్లించుకోక తప్పదు ▪ చిట్వేలి ఎస్సై వినోద్ కుమార్

**చిట్వేలి, మేజర్‌న్యూస్ ;** హెల్మెట్ ధరించి ప్రాణం విలువ తెలుసుకోండి హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపిన బైక్ పై మన పిల్లలు అని వెళుతున్నారని అనుకుంటున్నారా అక్కడే జాగ్రత్త తీసుకోవాలని కూడా చెప్పే బాధ్యత మన అందరిపై ఉందని హెల్మెట్ ధరించి బైక్ నడిపితే సురక్షిత ప్రాంతానికి ప్రయాణం సుఖమయంగా ఉంటుందని చిట్వేలు ఎస్సై వినోద్ కుమార్, వెల్లడించారు. బుధవారం, మండల కేంద్రంలోని ఇండియన్ గ్యాస్ గోడం వద్ద పోలీసులువాహనాలు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై వినోద్ కుమార్, మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన అవసరమన్నారు. హెల్మెట్ ధరించడం ద్వారా మన ప్రాణాలు మనమే రక్షించుకోవచ్చు అన్నారు. హెల్మెట్ పై పలుమార్లు ప్రదర్శనలు చేసి ప్రజలకు తెలియజేశామని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రతి పల్లెలోను హెల్మెట్ పై అవగాహన కల్పిస్తున్నామన్నారు. మైనర్ పిల్లలకు బైక్ఇవ్వరాదనిఆయనతెలియజేశారు. తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామని కూడా హెచ్చరించారు. బైక్ నడిపే ప్రతి ఒక్కరు ఆ వాహనానికి సంబంధించిన పత్రాలు కూడా మీ చెంత ఉండాలనే తెలియజేశారు. ఆటోలో అధిక లోడు వేసుకొనివెళ్లరాదని ఆటోడ్రైవర్లకుఆయన సూచించారు. ప్రతి ఒక్కరికి లైసెన్స్ తప్పనిసరి ఉండాలని



18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ప్రమాదాలను అరికట్టేందుకు ప్రతిరోజు వాహనాలు తనిఖీలు నిర్వహిస్తున్నామని ఆయన తెలియజేశారు. పల్లెల్లో సాంఘిక కార్యకలాపాలు చేసే వారిపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నైపుణ్యత పెంచేందుకే మాక్ అసెంబ్లీ

కమాండెంట్ ఆనంద్ రెడ్డి




**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** విద్యార్థినీ విద్యార్థులకు చదువుతోపాటు అన్ని రంగాలలో ముందుండే విధంగా వారికి నైపుణ్యత జ్ఞాపక శక్తి పెంచేందుకు మాక్ అసెంబ్లీ నిర్వహించామని పోలీస్ కమాండెంట్ ఆనంద్ రెడ్డి తెలిపారు సిద్ధవటం మండలంలోని భాకరాపేట సమీపాన ఏపీఎస్పీ 11వ పోలీస్ పటాలయంలోని జిల్లాపరిషత్ హైస్కూల్‌లో బుధవారం విద్యార్థినీ విద్యార్థులకు మార్క్ అసెంబ్లీ కార్యక్రమంలో నిర్వహించారు ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూవిద్యార్థులవిశ్వాసాన్నిఉల్లాసాన్నిపెంపొందించడానికి ఈ కార్యక్రమంలోనిర్వహించామనిచదువుతోపాటుఅన్నిరంగాలలోవిద్యార్థులు ముందుండాలని తెలిపారుకార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ పోతులూరయ్య, అసిస్టెంట్ కమాండెంట్ ప్రసాద్, ఆర్‌ఎస్ఐలు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు మెరుపు దాడులు



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల అసాంఘిక కార్యకలాపాలపై పులివెందుల పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు నగిరిగుట్ట పలు ప్రాంతాల్లో కోడి పందాలు నక్క ముట్టి నిర్వహిస్తున్న స్థావరాలపై సీఐ శ్రీరామ్, ఎస్సై తిమోతి, ఎస్సై మధుసూదన్ రెడ్డి తన సిబ్బందితో కలిసి .. మెరుపు దాడులు నిర్వహించారు. కోడి పందాల నుంచి 2000 నక్క ముట్టి నుంచి 7900 రూపాయలను స్వాధీనం చేసుకున్నారు అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు... దాదాపు 15 మందికి పైగా అదుపులోకి తీసుకొని కౌన్సిలింగ్ నిర్వహించి , కోర్టుకు హాజరు పరిచారు పేకాట కోడి పందాలు, నక్క ముట్టి , నాటు సారా, ఆరుబయట మద్యం సేవించడం అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పులివెందుల సిఐ శ్రీరామ్ హెచ్చరికలు జారీ చేశారు.. ఈ కార్యక్రమంలో అర్బన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ములకలచెరువులో భారీ చోరీ ...

**సుమారు రూ.20 లక్షల విలువైన నగదు, బంగారు ఆభరణాలు అపహరణ..!**



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలో సంచలనం రేపిన భారీ చోరీ ఘటన వెలుగులోకి వచ్చింది. నాయనచెరువుపల్లి రోడ్డులో నివాసముంటున్న బీగం విశ్వనాథ్ ఇంట్లో గుర్తు తెలియని దొంగలు చోరీకి పాల్పడి సుమారు రూ. 20 లక్షల విలువైన నగదు, బంగారు ఆభరణాలను అపహరించారు.ఇంటి సభ్యులు బయటకు వెళ్లిన సమయంలో దొంగలు ఇంటి తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించి బీరువాలను బద్దలు కొట్టి నగదు, బంగారు నగలను దోచుకెళ్లినట్లు సమాచారం. ఈ ఘటనతో స్థానికంగా తీవ్ర కలకలం రేగింది.సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. క్లూస్ టీమ్‌ను పిలిపించి ఆధారాలు సేకరించారు. దొంగలను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు.ఇటీవలి కాలంలో ఈ ప్రాంతంలో వరుస చోరీలు చోటుచేసుకోవడంతో స్థానిక ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. రాత్రి వేళల్లో అనుమానాస్పద వ్యక్తుల కదలికలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పోలీసులు ప్రజలకు సూచించారు.ఈ ఘటనపై ములకలచెరువు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఈ నెల 18 నుండి శ్రీ చౌడేశ్వరీదేవి జ్యోతి ఉత్సవాలు

▪ కరపత్రాలను ఆవిష్కరించిన ఆలయ కమిటీ సభ్యులు ▪ ప్రజలు,భక్తులు హాజరై జయప్రదం చేయాలని పిలుపు



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మదనపల్లె పట్టణం స్థానిక నీరుగట్టువారిపల్లి సిల్క్ టౌన్ నందు వెలసిన శ్రీ చౌడేశ్వరీదేవి జ్యోతి ఉత్సవ కరపత్రాలను ఆలయ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. బుధవారం శ్రీ చౌడేశ్వరీదేవి ఆలయం నందు జరిగిన కార్యక్రమానికి కమిటీ అధ్యక్షులు పురాణం చంద్రశేఖర్,కార్యదర్శి బండి పవన్ కుమార్, కోశాధికారి రామిశెట్టి రత్నమయ్య,గౌరవ అధ్యక్షులు మోడెం వెంకటరమణ,గౌరవ ఉపా ధ్యక్షులు శ్రీరామ్ చినబాబు,మోడెం సిద్ధప్ప,రామిశెట్టి నీలకంఠ,ఉప్పు రామచంద్ర, బి.నాగరాజు, ఆర్.కె. మోహన,జి.లక్ష్మీ నారాయణ,కొరముట్ల నాగరాజు మరియు ప్రభాకర్ శివయ్య,ఉప్పు శ్రీనివాసులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 18వ తేది బుధవారము నుండి 21వ తేది శనివారం వరకు అత్యంత వైభవంగా జ్యోతి ఉత్సవాలు జరుగుతాయని ప్రకరించారు.శ్రీ చౌడేశ్వరీ దేవి దేవస్థానం మరియు శ్రీతొగటవీర క్షత్రియ సంఘం,నీరుగట్టువారిపల్లి గ్రామప్రజలు, సహకారంతో ఈ వేడుకలు జరగనున్నాయని పేర్కొన్నారు.ఇందులో భాగంగా 18వ తేది శ్రీ గణపతి,శ్రీచౌడేశ్వరిదేవి,శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వెండి అలంకరణలో దర్శనమిస్తారు.సాయంత్రం నీరు గట్టువారిపల్లి ప్రజలు జ్యోతులతో దీలు మోయుట,19వతేదీ ఉగాది పండుగ రోజున ఉదయం మూలవిరాట్టుశ్రీగణపతి,శ్రీచౌడేశ్వరీ దేవి,శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారికి పంచామృ తాభిషేకము, పూజలు,తీర్థ ప్రసాద వినియోగము, సాయంత్రం విశేష అలం కరణ,రాత్రి సింహ వాహనంపై పుష్ప పల్లకిలో రంగురంగుల విద్యుత్ దీపాలు,బ్యాండు మేళాలు,పిల్లనగ్రోవి వాయిద్యా లతో,కాడ్వాడి సయాండి నృత్యాలు, చెక్క భజన లతో,వాణంబాడి డ్రమ్స్‌తోవైభవంగా ఊరేగిం పు,రాత్రి 9 గంటలకు అగ్నిగుండ ప్రవేశం,జ్యోతి ఉత్సవము జరుగు తుం దన్నారు.20వ తేది సాయంత్రం ఉట్ల తిరుణాల మరియు పగలు తిరు ణాల కన్నుల పండుగగా జరుగుతుంద న్నారు. 21వ తేది ఉదయం జ్యోతి ప్రసాద వినియోగము, సాయంత్రం అమ్మవారి లడ్డు,విలువైన చీరలు మరియు జ్యోతి నాణ్యములు వేలం వేయబడునని ప్రకటించారు.కావున ఈ వేడుకల్లో భక్తాదులు విచ్చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించి,అమ్మవారికృపకుపాత్రులై ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు పొందాలని ఆకాంక్షించారు.

# హెచ్‌పివి వ్యాక్సిన్ ద్వారా క్యాన్సర్ నుండి బాలికలకు ఆరోగ్య రక్ష

▪ ప్రాథమిక వైద్యాధికారులు ▪ డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ హేమలత




**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మహిళలలో గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ నుండి ముందస్తుగా విజయం సాధించుటకై మండలంలో మార్చి నెల 12వ తేదీ నుండి ప్రారంభం కానున్న హెచ్.పి.వి టీకాల కార్యక్రమము నీటి నుంచి ప్రారంభమవులని దువ్వూరు ప్రభుత్వ ప్రాథమిక వైద్యాధికారులు డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ హేమలత లు పేర్కొన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వారు మాట్లాడుతూ గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ ను నివారించుటకు ఖరీదైన హెచ్.పి.వి వ్యాక్సిన్ జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మరియు పట్టణ ఆరోగ్య కేంద్రాలలో మూడు నెలల వరకు, ఉచితముగా 14 సంవత్సరముల బాలికలకు హెచ్.పి.వి వ్యాక్సిన్ వేయడం జరుగుతుందని ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు.నేడు 12వ తేదీనప్రారంభమయ్యేహెచ్.పి.విటీకాల కార్యక్రమం కు సంబంధించిన అన్ని ఏర్పాట్లను సంసిద్ధం చేశామని, మండలంలోని 14 సంవత్సరముల బాలికలందరికీ హెచ్.పి.వి టీకాలు వేయించాలని ఆదేశాలుచేశామని,14సంవత్సరముల బాలికలకు, తల్లిదండ్రులకు, పాఠశాల అధ్యాపకులకు, ఆరోగ్య కార్యకర్తలకు, ఆశా కార్యకర్తలకు మరియు అంగనవాడి కార్యకర్తలకు అవగాహన కల్పించా మని, హెచ్.పి.వి వ్యాక్సిన్ బాలికల ఆరోగ్య రక్షణకు ఒక వరం లాంటిదని, ఈ వ్యాక్సిన్ వేయించుకోవడం వలన గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ పై విజయం సాధించవచ్చు అని తెలియజేశారు.

# రాయలసీమ రత్నం రాళ్లపల్లి



**కడప టౌన్ , మేజర్‌న్యూస్ :** శాస్త్రీయమైన సాహిత్య విమర్శకు కళాత్మకమైన రూపురేఖలు దిద్దిన ఆధునికాంధ్ర సాహిత్య విమర్శకుల్లో రాయలసీమ రత్నంగా పేర్కొనదగిన వారు రాళ్లపల్లి అనంత కృష్ణ శర్మని వైయస్సార్ కడపజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక కడప రాజీవ్ కల్చరల్ క్లబ్ లో రాళ్లపల్లి 47వ వర్ధంతిని ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ రాళ్ల పల్లి అనంతకృష్ణ శర్మ సంప్రదాయ పాండిత్యంలో,ఆధునికసాహిత్యవిమర్శలోగొప్ప పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్నారు. స్వతంత్ర సాహిత్య విమర్శకు దారి చూపింది కట్టమంచి రామలింగారెడ్డి అయినా దాన్ని గమ్యం చేర్చింది మాత్రం రాళ్లపల్లి వారే అన్నారు. ఆయన 8 దశాబ్దాలకు పూర్వమే అత్యాధునికంగా ఆలోచించి వేమనను వీరబ్రహ్మం, ఏగంటి, ఆనంద వరదరాజ యోగి, ముత్యాల నారసింహయోగి వంటి వారితో పోల్చి తృప్తి పడక కన్నడ భాషలోని సర్వజ్ఞుడు, బసవేశ్వరుడు తమిళ భాషలోని తిరువళ్ళు వారితో, చివరకు రామకృష్ణ పరమహంసతో పోల్చి సామ్య వైషమ్యాలను ప్రస్తావించి వేమన కవిత్వం గాలి వంటిదని, వేమన ఒక విధమైన అద్వైతి అని మొదటిసారిగా చెప్పిన ఘనత రాళ్లపల్లి వారికే దక్కుతుందన్నారు. రేడియోకు ఆకాశవాణి అని పేరు సూచించింది వారేనన్నారు.రాళ్లపల్లి సంగీతంలో, సాహిత్యంలో సమ ప్రతిభను కనపరచాలని ఆయనను గణ కళాసింధు, గాన కళా ప్రపూర్ణ, సంగీత కళా రత్న, సంగీత కళానిధి అనే బిరుదులతో సత్కరించారని, 1974 శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్‌తో సత్కరిం చిందన్నారు.ఈకార్యక్రమంలో వి. వెంకటేశ్వ రాచారి, ఎం మురళి, డి గంగయ్య, డి సుధాకర్, వి ప్రకాష్, ఎంసత్యనారాయణ, ఏపవన్‌కుమార్, ఎం చెన్నయ్య, ఎన్ వీరన్న, ఎం వెంకటసుబ్బయ్య, ఎన్ ప్రకాష్‌శర్మ,బాలఓబయ్యతదితరులు పాల్గొన్నారు.

# గిరిజన భూమిలో ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు

పుల్లంపేట ఏఈ కార్యాలయం ఎదుట నిరసన



**పుల్లంపేట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా పుల్లంపేట మండలం రంగంపల్లి గ్రామపంచా యతీ పరిధిలోనిరాచపల్లిఎస్టీకాలనీవాసులు అనుభవంలో ఉన్న భూమిలో అక్రమంగా కబ్జా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని గిరిజనులు ఆరోపించారు. రాజకీయ అండదం డలతో కొందరు భూకబ్జాదారులు రాత్రికి రాత్రే ఆ భూమిలో రెండు కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశారని వారు తెలిపారు.ఈ ఘటనకు నిరసనగా ఎస్టీ కాలనీ వాసులు బుధవారం ఉదయం పుల్లంపేట విద్యుత్ శాఖ ఏఈ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు టి. రాధాకృష్ణ, సీపీఐ రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, బీకేవైఎంయూ నాయకుడు ఎం. జయ రామయ్యమాట్లాడుతూ రంగంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని రెవెన్యూ సర్వే నంబర్ 585లో ఉన్న భూమిని గతంలో ఎస్టీ గిరిజనులకు ఇవ్వాలని రెవెన్యూ అధికారులు హామీ ఇచ్చారని తెలిపారు. ఎనిమిదో విడత అసైన్మెంట్ భూ పంపిణీ కార్యక్రమంలో ఈ భూములను గిరిజనులకు పట్టాలుగా మంజూరు చేస్తామని అప్పట్లో చెప్పినట్లు పేర్కొన్నారు.అయితే ప్రస్తుతం కొందరు భూకబ్జా దారులు రాజకీయ అండతో ఆ భూములను ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. గిరిజనులు పలు మార్లు పుల్లంపేట విద్యుత్ శాఖ ఏఈ కార్యా లయానికి వినతిపత్రాలు ఇచ్చినా పట్టించుకోలేదని, భూకబ్జా దారులకు అనుకూలంగా వ్యవ హరిస్తున్నారని వారు విమర్శిం చారు. గిరిజనులకు న్యాయం చేయకుండా అక్రమంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్లను వెంటనే తొలగించాలని, ఈ ఘటనపై పై అధికా రులు విచారణ జరిపి సంబంధితఅధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే ఈ నెల 30వతేదీ సోమవారం ఉదయం సీపీఐ, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గిరిజనులతో కలిసి పుల్లం పేట విద్యుత్ శాఖ ఏఈ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పుల్లంపేట మండల పార్టీ కార్యదర్శి రాజబోయిన సెల్వన్ కుమార్, డీహెచ్‌పీఎస్ జిల్లా నాయకులు కటారి గోపాల్, దార్ల నాగేశ్వరరావు, మండల పార్టీ సహాయ కార్యదర్శి పెంచలయ్య, వెంకటరమణతో పాటు ఎస్టీ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే మాధవి




**కడప రూరల్ మేజర్ న్యూస్ :** నగర అభివృద్ధిలో భాగంగా 21వ డివిజన్ సి.పి. బ్రౌన్ గ్రంథాలయం సమీపంలో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి బుధవారం భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సిసి రోడ్డు మరియు ఆర్ఓబి పనులు పూర్తి కావడమనేది నగరానికి ఎంతో కీలకం అన్నారు. ఈ ప్రాజెక్ట్ అందుబాటులోకి వస్తే 15, 16,17, 19 21వ డివిజన్లలోని దాదాపు 20,000 మంది జనాభాకు నేరుగా రవాణా సౌక ర్యం మెరుగుపడుతుందని, గతంలో రైలు వచ్చే సమయంలో ఇక్కడ గంటల తరబడి ట్రాఫిక్‌లో ఆగిపోవాల్సి వచ్చేదని, ఇప్పుడు ఈ రోడ్డు పనులు పూర్తయితే ఎక్కడా ట్రాఫిక్ జామ్ లేకుండా, ప్రజలందరూ సులభంగా రింగ్ రోడ్డుకు చేరుకునే అవకాశం ఉంటుంది అని వివరించారు. నగర ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, అత్యా ధునిక మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోం దని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇం చార్జి,స్థానిక మున్సిపల్ అధికారులు, కూటమి నాయకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# జూదరులు అరెస్ట్

**సింహాద్రిపురం మేజర్‌న్యూస్:** పులివెందుల నియోజకవర్గంలోని సింహాద్రిపురం మండలం అంకాలమ్మ గూడూరు సమీపంలో జూదమాడుతున్న ఏడు మందిని అరెస్టు చేసి వారి దగ్గర నుంచి 40,500 నగదు స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పి మురళి నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యక్రమాలు ఎక్కడ జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. మట్కా జూదం ఆడుతున్నారని సమాచారం తెలిసిన వెంటనే 9121100545నెంబర్ కాల్ చేయాలన్నారు.

## ఆధునిక నిర్మాణ సాంకేతికతలపై దృష్టి సారించాలి

– విశ్వం సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు వర్క్ షాప్

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** అంగళ్లు సమీపంలోని విశ్వం ఇంజినీరింగ్ కళాశాలలో సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో వారం రోజులపాటు వర్క్‌షాప్‌ను మార్చి 2 నుండి 7 వరకు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.ఈ వర్క్‌షాప్ ద్వారా ఆధునిక నిర్మాణ సాంకేతికతలు,బిల్డింగ్ ఇన్ఫర్మేషన్ మోడలింగ్ (బీఐఎం) మరియు సస్టైనబుల్ మౌలిక వసతుల రూపకల్పనపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.నిర్మాణ ప్రణాళిక,డిజైన్ నిర్వహణలో బీఐఎం సాంకేతికతల వినియోగంపై ప్రత్యేకంగా చర్చించారు.ఈ కార్యక్రమానికి సివిల్ ఇంజినీరింగ్ నిపుణులు డాక్టర్ ఎన్.శివకుమార్ వనరుల వ్యక్తిగా హాజరై స్మార్ట్ నిర్మాణ విధానాలు,డిజిటల్ మోడలింగ్ పద్ధతులు మరియు ఆధునిక నిర్మాణ రంగంలో బీఐఎం ప్రాధాన్యతపై సవివరంగా వివరిం చారు.ఆయన నిర్వహించినసాంకేతికఉపన్యాసాలు,ప్రదర్శనలద్వారావిద్యార్థులు తాజా సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పొందారు.ఈ కార్యక్ర మానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణారెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.ఎస్.గౌస్ బాషా హాజరై విద్యార్థులు ఇటువంటి సాంకేతిక కార్యక్రమాలలో పాల్గొని తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డా. ఎస్.రీహానా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సస్టైనబుల్ నిర్మాణ విధానాల కోసం బీఐఎం వంటి ఆధునిక సాంకేతికతలపై అవగాహన ఎంతో అవసరమనితెలిపారు.సాంకేతికఉపన్యాసాలు,ప్రాక్టికల్‌డెమోన్స్ట్రేషన్లు, ఇంటరాక్టివ్‌సెషన్లతోఈ వర్క్‌షాప్ విజయవంతంగా ముగిసింది.ఈ కార్యక్రమంలో సివిల్‌ఇంజినీరింగ్‌విభాగం అధ్యాపకులు పాల్గొని సహకరించారు.విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని నిపుణుల మార్గదర్శకత్వాన్ని పొందారు.



# డ్రగ్స్,గంజాయి వంటి మత్తుపదార్థాల నిర్మూలనపై డివైఎఫ్ఐ జనచైతన్య జీపు జాతా




**కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** డ్రగ్స్,గంజాయి నీ వ్యతిరేకిస్తూ యువతను చైతన్య పరిచే విధంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మార్చి 17,18 న రెండు రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా జన చైతన్య జీపు జాతా నిర్వహిస్తున్నట్లు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముడియం చిన్ని వీర నాల శివకుమార్ లు తెలిపారు.బుధవారం కడప జిల్లా కార్యాలయం నందు జన చైతన్య జీపు జాతా పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో యువతను పట్టి పీడిస్తున్న మహమ్మారి డ్రగ్స్ మరియు గంజాయి రెండు అన్నారు.వీటి బారిన పడి యువత తమ ఉజ్వల భవిష్యత్ ను నాశనం చేసు కుంటున్నారని అటు తల్లిదండ్రులకు,ఇటు సమా జానికి పనికిరాకుండా పోతున్నారని అన్నారు. వీటిని అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వాల పై ఉం దన్నారు.డ్రగ్స్,గంజాయి మాఫియాను నిర్మూలిం చాలన్నారు. విద్యాసంస్థల వద్ద టాస్క్ ఫోర్స్ ఏర్పా టు చేయాలన్నారు. ప్రభుత్వం మత్తుపదార్థాల వినియోగం వల్ల జరిగే అనర్థాలపై పాఠ్యపుస్తకాల్లో ప్రత్యేక పాఠ్యాంశాన్ని చేర్చాలన్నారు. అలాగే ప్రభుత్వాసుపత్రిలో అత్యాధునిక మత్తు విముక్తి కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ఏరియాలో క్రీడా మైదానాలు ఏర్పాటు చేయాలని తద్వారా క్రీడలను ప్రోత్సహించాలని అన్నారు. ప్రధానంగా యువత చెడు మార్గాల వైపు ఉపాధి లేఖనే ఎక్కువ మొగ్గు చూపే అవకాశం ఉందని కావున ఉపాధి పరిశ్రమలుఏర్పాటుచేయాలని ఉపాధి కల్పించాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జనచైతన్య జీపు జాత ద్వారా యువతను చైతన్య పరుస్తూ ప్రజలకు అవగాహన కార్యక్రమాలు వం టివి నిర్వహిస్తూ వెళ్తామన్నారు. 17న బద్వేలులో జీపు జాత ప్రారంభమై మైదు కూరు ప్రొద్దుటూరు, జమ్మలమడుగు ,కమలాపురం నియోజకవర్గాల మీదుగా వెళుతూ 18వ తేదీ సాయంత్రం జాతా కడపలో ముగుస్తుందన్నారు.ఈ జాతాను యువత, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరా రు.కార్యక్రమంలోజిల్లా ఉపాధ్య క్షులు గండి. సునీల్,నగర ఉపాధ్యక్షులు పెద్దన్న పాల్గొన్నారు.

# డిన్నర్ తర్వాత యాలుకలు ఇది ఒక్కటి తీసుకుంటే చాలు

– శరీరానికి అనేక లాభాలు కలుగుతాయి



**దువ్వూరు, మేజర్న్యూస్ :** యాలకులు భారతీయ ఆహార సంస్కృతిలో ఒక ముఖ్యమైన మసాలా పదార్థం. దీనిని వంటల్లో ఉపయోగించడంలోనే కాదు, ఆయుర్వేదంలోనూ అధిక ప్రాముఖ్యత ఉంది. యాలకులు తియ్యటి సువాసనతో పాటు అనేక ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. ముఖ్యంగా రాత్రి భోజనం తర్వాత ఒకటి లేదా రెండు యాలకులు నమిలితే శరీరానికి అనేక లాభాలు కలుగుతాయి. యాలకుల్లో ఉన్న నేచురల్ ఆయిల్స్ జీర్ణ క్రియను మెరుగుపరుస్తాయి. రాత్రి భోజనం తర్వాత యాలకులు తినడం వలన అజీర్ణం, కడుపు నొప్పి, గ్యాస్ సమస్యలు తగ్గుతాయి. ఇందులోని యాంటీ-ఇన్ఫ్లమేటరీ లక్షణాలు పేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. భోజనం తర్వాత ఆసిడ్ రిఫ్లక్స్ సమస్య ఎక్కువగా వస్తుంది. యాలకులు మైదాన గ్రంధులను ఉత్తేజ పరిచి కడువులో ఆసిడ్ స్థాయిని నియంత్రిం చడంలో సహాయవడతాయి. యాలకులు నాచురల్ డయూరెటిక్గా పనిచేసి అధిక రక్తపోటును తగ్గిం చడంలోసహాయపడతాయి.ఇదిశరీరంలో సోడి యం నిల్వలను నియంత్రించడంలో సహాయ పడు తుంది.యాలకుల్లోన్యూట్రియంట్స్మెదడు ఆరో గ్యాన్ని మెరుగుపరిచే గుణాలు కలిగి ఉంటాయి. ఇది ఒత్తిడిని తగ్గించి మానసిక ప్రశాంతతను అందిస్తుంది. రాత్రి భోజనం తర్వాత యాలకులు తీసుకోవడం వల్ల గాడి నిద్రకు సహాయపడు తుంది. యాలకుల్లో యాంటీ-ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉండటంతో శ్వాస సంబంధిత సమస్యలు తగ్గి పోతాయి.రాత్రిపూటదీన్ని తీసుకోవడం వలన జలుబు, దగ్గు, శ్వాస సంబంధిత ఇబ్బందుల నుంచి ఉపశమనం పొందవచ్చు. దీనిలోని యాంటీ-ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని హానికరమైన ఫ్రీ రాడికల్స్ నుంచి రక్షించి రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తాయి. యాలకులు డిటాక్సిఫైయింగ్ గుణాలను కలిగి ఉండటంతో శరీరంలోని విషతత్వాలను తొలగించడంలో సహా యపడతాయి. ఇది చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచి, మొటిమలు, మురికి నుంచి రక్షణ ఇస్తుంది. దీనిలోని మటాబాలిజాన్ని పెంచే గుణాన్ని కలిగి ఉంటాయి. రాత్రి భోజనం తర్వాత యాలకులు తినడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడి, కొవ్వును త్వరగా కరిగించుకోవడానికి సహాయపడుతుంది. యాలకులు ప్రాకృతిక మూత్రవిసర్జక గుణాలను కలిగి ఉంటాయి. ఇది మూత్రాశయ ఆరోగ్యాన్ని మెరుగుపరిచి మూత్ర సంబంధిత ఇబ్బందులను తగ్గించడంలో సహాయపడుతుంది. భోజనం తర్వాత ఒకటి లేదా రెండు యాలకులు నేరుగా నమిలి తినవచ్చు. గోరువెచ్చని నీటితో లేదా పాలతో కలిపి తాగవచ్చు. యాలకులను పొడి చేసి తేనెతో మిక్స్ చేసి తీసుకోవచ్చు.

# క్రమశిక్షణ,నాణ్యమైన విద్యకు నెలవు విజయభారతి పాఠశాల

■ ప్రతి ఏడాది రాష్ట్రస్థాయి ర్యాంకులు కైవసం చేసుకోవడమే నిదర్శనం ■ ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రశంసలు ■ అట్టహాసంగా పాఠశాల వీడ్కోలు సమావేశం



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** క్రమశిక్షణ,నాణ్యమైన విద్యాబోధనకు పట్టణంలోని సొసైటీ కాలనీ నందు గల విజయ భారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నెలవని,ప్రతి ఏడాది పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్రస్థాయి ర్యాంకులు కైవసం చేసుకోవడమే ఇందుకు నిదర్శనమని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పేర్కొన్నారు.బుధవారం స్థానిక విజయభారతి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ నందు చైర్మన్ డాక్టర్ ఎన్.సేతు ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ నిశ్చిత సేతు పర్యవేక్షణలో జరిగిన 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం విద్యార్థుల్లో స్ఫూర్తి నింపడంతోపాటు,వారి జీవితాల్లో ఏప్పటికి మరచి పోని విధంగా కార్యక్రమం నిర్వహించి విద్యార్థుల తల్లి తండ్రుల సమక్షంలో వారికి శుభాకాంక్షలు తెలిపారు.విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తుకు పదవ తరగతిలో మంచి పలితాలు సాధించే విధంగా విద్యార్థులను ప్రోత్సహిస్తూ సన్నద్ధం చేశారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేతో పాటు మునిసిపల్ వైస్ చైర్మన్ జింకా చలపతి,బిజెపి సీనియర్ నాయకులు చల్లపల్లి నరసింహ రెడ్డి,డాక్టర్ అజ్మతుల్లా ఖాన్, ప్రిన్సిపాల్ నిశ్చిత సేతులు హాజ రయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేలాదిమంది విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసిన గొప్ప విద్యావేత్త సేతు అని ప్రశంసిం చారు. విద్యార్థులకు మెరుగైన విద్యా బోధనతోపాటు దేశభక్తి,క్రీడలు,సంగీతం,కరాటే వంటి అంశాలలో శిక్షణ ఇస్తూ రాష్ట్రస్థాయిలోనే పాఠశాలకు గుర్తింపు తీసుకొచ్చారని కొనియాడారు.సేవా కార్యక్రమాల లోనూ తనదైన పాత్ర పోషిస్తున్నారని,ఈ ఏడాది పదవ తరగతి ఫలితాల్లో విజయ భారతి పాఠశాల రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలవాలని ఆకాంక్షిం చారు.అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ మదనపల్లె పట్టణంలో విలువలుతో కూడిన విద్యాభ్యాసం అందిస్తూ,వారిని ఉత్తమ ఫలితాలతో ప్రయోజకులుగా మార్చడంలో విజయభారతి విద్యాసంస్థ రాష్ట్రస్థాయిలో ప్రత్యేక స్థానం ఉంద న్నారు.త్వరలో జరుగబోవు పదవ తరగతి పరీక్షల్లో రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో విజయభారతి విద్యాసంస్థను నిలబెట్టాలని ఆకాం క్షించారు. విద్యార్థులు పరీక్షలను ఒత్తిడికి దూరం గా,ప్రశాం తంగా పరీక్షలు రాయాలన్నారు.ఉత్తమ ఫలితాలు సాధించడంలో విజయభారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ చరిత్ర చాలా గొప్పదని కితాబునిచ్చారు. అనంతరం డాక్టర్ ఎన్.సేతు మాట్లాడుతూ పదవ తరగతిలో విద్యార్థులందరు చక్కగా పరీక్షలు రాయడానికి మానసికంగా సిద్ధం కావాలని,చక్కగా చదువుకొని,ఒత్తికిలోను కాకు ండా ప్రశాంతంగా పరీక్షలు రాసి మంచి మార్కులతో పాఠశాలకు ఉపాధ్యాయులకు గౌరవం గుర్తింపు తీసుకురావా లని సూచించారు.అనంతరం వాయిస్ ఆఫ్ ద పీపుల్గా గుర్తింపు పొందిన జింక చలపతి జన్మ దిన వేడుకలను విద్యార్థుల సమక్షం లోనిర్వహి ంచిపుట్టినరోజుశుభాకాంక్షలుతెలిపారు.ఈ కార్యక్ర మంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యా ర్థులు, సిబ్బంది విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయండి

మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల మేజర్ న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపించి 15 సంవత్సరాలు పూర్తి చేసుకుని 16వ సంవత్సరంలోకి అడుగుపెడు తున్న సందర్భంగా పులివెందుల పట్టణంలోని భాకరాపురం సమీపంలో ఉన్న వైఎస్ జగన్ క్యాంప్ కార్యా లయంలో నిర్వహించే వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి పులివెందుల నియో జకవర్గంలోని వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు భారీగాతరలిరావాలని మున్సిపల్ఇంచార్జ్వైస్ మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప ఎంపీ వైస్ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం 9 గంటలకు స్థానిక భాకరాపురంలో ఉన్న జగన్ క్యాంప్ కార్యాలయం నందు పార్టీ జెండా ఎగరవేసే కార్యక్రమాన్ని 9 గంటల 30 నిమిషాలకు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తొండూరు మండల వైఎస్సార్ సీపీ ఇన్చార్జి వైఎస్ మధు రెడ్డి వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి సతీష్ రెడ్డి దుష్యంత్ రెడ్డి పాల్గొనడం జరుగుతుందని అందువల్ల పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు

# పేద వృద్ధులకు నూతన దుస్తుల పంపిణీ




**ప్రొద్దుటూరు, మేజర్న్యూస్:** ఆంధ్రప్రదేశ్ మదర్ థెరిస్సా దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని అమ్మానాన్న మదర్ థెరిస్సా షబ్బీర్ వృద్ధాశ్రమంలో బుధవారం పేద వృద్ధులకు నూతన దుస్తులు అందించారు. వెలవలి గ్రామం వాస్తవ్యులు హుస్సేన్ సహకారంతో దాదాపు 55 మంది వృద్ధులకు నూతన దుస్తులను రాష్ట్ర అధ్యక్షుడు షాకీర్ హుస్సేన్ వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. షాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ వృద్ధులకు దివ్యాంగులకు అడిగిన వెంటనే దాతలు సహకరించడం చాలా అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటలక్ష్మి, జ్యోతి, కేశవ, లక్ష్మి, సావిత్రి, అల్తాఫ్, ఎద్దు సుబ్బరాయుడు, అమ్మ నాన్న మదర్ థెరిస్సా షబ్బీర్ వృద్ధాశ్రమం మేనేజర్, మిత్రబృందం పాల్గొన్నారు.

# ప్రభుత్వ వార్డెన్స్ ప్రభుత్వ హాస్టల్స్‌లో ఉండే ప్రతి విద్యార్థి, విద్యార్థినీలను సొంత బిడ్డల్లా చూసుకోవాలి

ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** ప్రభుత్వ వార్డెన్స్ ప్రభుత్వ హాస్టల్స్ లో ఉండే ప్రతి విద్యార్థి, విద్యార్థినీలను సొంత బిడ్డల్లా చూసుకోవాలని ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి సూచించారు. బుధవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ హాస్టల్స్ వార్డెన్స్ తో సమావేశం నిర్వహించారు. హాస్టల్స్ లోని సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే రెండు రోజుల్లో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. హాస్టల్స్ ఉన్న ప్రతి విద్యార్థిని కన్నబిడ్డల్లా చూసుకోవాలని, భోజనం మెనూ ప్రకారము పెట్టాలని ఆదేశించారు. తాను హాస్టల్స్ ను సడెన్ విజిట్ చేస్తానని అప్పుడు అవకతవకలు ఉంటే చర్యలు తీసుకుంటామని తెలిపారు.





## మట్లి మాతమ్మ తిరునాళ్లకి హాజరైన నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ చమర్తి



వీరబల్లె ,మేజర్ న్యూస్; రాజంపేట నియోజకవర్గం, వీరబల్లె మండలం, మట్లి గ్రామం నందు పర్యటిస్తూ గ్రామస్తుల ఆహ్వానం మేరకు మాతమ్మ తల్లి తిరుణాలకి హాజరై అమ్మవారిని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ని ఘనంగా సత్కరించి,అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## వైసిపి నాయకుడు బావాజాన్ ఇంట ఇఫ్తార్ విందు

**- హాజరైన మైనార్టీలు,పార్టీ నాయకులు**



బి.కొత్తకోట,మేజర్ న్యూస్ : పట్టణంలోని వైసీపీ సీనియర్ నాయకుడు బీసీ కాలనీకి చెందిన బావజాన్ (బ్రిక్స్) పవిత్ర రంజాన్ మాసాన్ని ఒక్క పొద్దులు (రోజా) నిర్వహిస్తున్న ముస్లింలకు తన ఇంటి వద్ద బుధవారం ఇఫ్తారు విందు ఏర్పాటు చేశారు.ఈ విందుకు వైసిపి టౌన్ అధ్యక్షుడు సి.ఆర్ చిన్నికృష్ణ,ఒకటో సచివాలయం మాజీ కన్వీనర్ జి.చాంద్ బాషా,వైసిపి నాయకులు సంపతికోట మహమ్మద్ సాదిక్,ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఇఫ్తార్ విందు ఎంతో పుణ్యప్రదమైందన్నారు.ఇందులో పాల్గొంటే అల్లా అనుగ్రహం లభిస్తుందన్నారు.బావాజాన్ ఇంట ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు అద్భుతంగా జరిగిందని ప్రశంసించారు.

## నగరంలో పోలీసులు ఫుట్ పెట్రోలింగ్

కడప క్రైమ్ మేజర్ న్యూస్: శాంతిభద్రతల పరిరక్షణ, చైన్ స్నాచింగ్ లు,ఈవ్ టీజింగ్, ర్యాష్ డ్రైవింగ్ తదితర నేరాల కట్టడికి బుధవారం సాయంత్రం కడప వన్ టౌన్ సి.ఐ చిన్న పెద్దయ్య ఆధ్వర్యంలో నగరంలోని పాత బస్సు స్టాండ్ నుండి జియోన్ కాలేజ్ సర్కిల్ వరకు పోలీస్ సిబ్బంది ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తుల సమాచారాన్ని డయల్ 112 ద్వారా సమాచారమివ్వాలని సి.ఐ చిన్న పెద్దయ్య సూచించారు. రోడ్డుపై అడ్డదిడ్డంగా వాహనాలు నిలపకూడదని వాహనదారులకు సూచించారు.



# వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి : ఎంపీపీ నిర్మల నారాయణ

**కలసపాడు మేజర్ న్యూస్** మండలం లో రాబోయే వేసవి కాలంలో మంచినీటి ఎద్దడి ఎదురుకాకుండా ముందస్తు చర్యల్లో భాగంగా నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలని కలసపాడు మండల అధ్యక్షురాలు బోధన బోయిననిర్మల నారాయణ పేర్కొన్నారు బుధవారం స్థానిక ఎంపీడీవో సభా భవనంలో ఎంపీపీ బోధన బోయిన నిర్మల నారాయణ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే వేసవికాలంలో తాగునీటి ఎద్దడి ఎదురుకాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు ఆయా గ్రామపంచాయతీ సచివాలయాల్లో అధికారులు ఎప్పటికప్పుడు మంచినీటి సమస్యపై స్పందిస్తూ ముందస్తుగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు మండలంలోని తాగునీటి వనరులు ఏ విధంగా పనిచేస్తున్నాయి ఏ ఏ రకాలు పరికరాలు కావాలనే వివరాలను ముందుగా ప్రజల నుంచి తెలుసుకొని వాటిని సిద్ధం చేసుకోవాలని ఆమె తెలిపారు ఆర్డబ్ల్యూఎస్ ఏ రాము మాట్లాడుతూ గ్రామాల్లో మంచినీటి సమస్య ఉంటే ప్రజలు తమ దృష్టికి తీసుకురావాలని ప్రస్తుతం సర్పంచుల కాల వ్యవధి ముగియడంతో పంచాయతీ కార్యదర్శులు తమ కు నీటి సమస్యను తెలపాలన్నారు మండలంలో ఎక్కడ నీటి సమస్య లేకుండా నీటి సమస్య తీర్చడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటామన్నారు అదేవిధంగా విద్యుత్ సమస్యపై ఏ ఈ పైరాజుపాలెం సర్పంచి సుధా రామకృష్ణారెడ్డి మండిపడ్డాడు ఈ సందర్భంగా ఏ ఈ మాట్లాడుతూ నేను కొత్తగా వచ్చానని ఏమైనా



సమస్యలు ఉంటే పరిష్కరిస్తారని ఆయన తెలియజేశారు వ్యవసాయానికి 9 గంటల విద్యుత్ సరఫరా కచ్చితంగా ఇస్తున్నామని ఆయన తెలియజేశారు ఆర్ ఐ సింధుజ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి కొత్త పాస్ బుక్కులు అందజేయడం జరుగుతుందని రీ సర్వే జరిగే చోటా కొన్ని అభ్యంతరాలు వస్తున్నాయని వాటిని కూడా సవరించి కొత్త పాసుబుక్కులు ఇస్తామని ఆమె తెలియజేశారు అదేవిధంగా అన్ని శాఖల అధికారులు వారి వారి పాలన గురించి వివరించడం జరిగింది ఎంపీడీవో మహబూబ్ బి మాట్లాడుతూ ఈ రామాపురం సర్పంచి సేవలు పై కొనియాడారు అనంతరం సర్పంచులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అంకన గురివిరెడ్డి ఎంపీటీసీలు సర్పంచులు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు

# ముద్దవారిపల్లెలో మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ

కలసపాడు మేజర్ న్యూస్ : కలసపాడు మండలం ముద్దవారిపల్లె గ్రామంలో బుధవారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ముద్దవారిపల్లె గ్రామానికి చెందిన సగిలి ఇమ్మానుయేలు పోరుమామిళ్ల మండల పరిధిలోని ఒక నీటి నిల్వ ప్రాంతంలో పడిపోవడంతో అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేయడంతో, బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు మందకృష్ణ మాదిగ గ్రామానికి చేరుకున్నారు.బుధవారం ఉదయం సుమారు 11.37 గంటలకు మృతుడి తల్లిదండ్రులను కలిసి మాట్లాడిన ఆయన, వారి బాధను పంచుకుని పూర్తి వివరాలు తెలుసుకున్నారు. ఇమ్మానుయేలు మృతి విషయంలో తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేస్తున్నందున, ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ విషయంలో పోలీస్ ఉన్నతాధికారుల దృష్టికి విషయం తీసుకెళ్లి నిజానిజాలు వెలికితీసి న్యాయం చేయాలని కోరుతామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల సమాఖ్య జాతీయ నాయకులు ఓబుళాపురం శోభన్ కుమార్, దేవానందం ఎంఈఎఫ్ నియోజకవర్గం అధ్యక్షులు యరబల్లె ఓబయ్య నాయకులు ఈరి ఆనంద్



గడికోట బాల ఓబయ్య కమలాపురం ప్రసాద్ సగిలి ఆనందరావు సగిలి గరయ్య రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు జాకోబ్ యంబడి ఈశ్వర్ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గం ఇన్చార్జి గంగిపోగు నరసింహులు నారిపోగు మనోజ్ సాగర్ వీరపోగు రాజేష్ రాహుల్ ప్రశాంత్ తో పాటు సుమారు 300 మందికి పైగా ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధిక శబ్దాల సైలెన్సర్లు ధ్వంసం




కడప క్రైమ్ మేజర్ న్యూస్ : కడప నగరంలో సైలెన్సర్లు బిగించుకుని భారీ శబ్దాలు చేసుకుంటూ తిరుగుతున్న ద్విచక్ర వాహనాలపై జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు పోలీసులు ఉక్కుపాదం మోపారు. కడప టౌన్ డి.యస్.పి. వేంకటేశ్వరులు ఆద్వర్యంలో కడప ట్రాఫిక్ సీ.ఐ సురేష్ రెడ్డి టూవీలర్లకు కంపెనీ బిగించిన సైలెన్సర్లను మార్చి అధిక శబ్దం చేసే సైలెన్సర్లు బిగించుకొని తిరుగుతున్న 50 సైలెన్సర్లను ఇటీవల స్వాధీనం చేసుకున్నారు. నగరంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద బుధవారం సాయంత్రం రోడ్డు రోలర్ తో తొక్కించి వాటిని ధ్వంసం చేశారు. ఎవరైనా అధిక శబ్దం చేసే సైలెన్సర్లను వినియోగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కడప డి.ఎస్.పి హెచ్చరించారు.

మెకానిక్ లు శబ్దం చేసే సైలెన్సర్లను వాహనాలకు అమర్చితే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మైనర్ డ్రైవింగ్ చేసే పిల్లల తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్ కు పిలిపించి హెచ్చరించడం జరిగిందని డి.ఎస్.పి తెలిపారు. యువత అతి వేగంతో వాహనాలు నడిపి తమ ప్రాణాలను పోగొట్టుకోకూడదని డి.ఎస్.పి వెంకటేశ్వర్లు సూచించారు.

## అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం..

**- రూరల్ సీఐ సీతారాం రెడ్డి ఆధ్వర్యంలో పేకాట స్థావరాలపై మెరుపు దాడులు**

సింహాద్రిపురం మేజర్ న్యూస్: సింహాద్రిపురం మండలం అంకాలమ్మ గూడూరు లోని పొలాల్లో పేకాట స్థావరాలపై మెరుపు దాడులు నిర్వహించారు 40 వేల 500 నగదు ఎనిమిది మంది జూదరులను అదుపులోకి తీసుకున్నారు రూరల్ సీఐ సీతారాం రెడ్డి... అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ... ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని... పల్లెలో ప్రశాంతంగా ఉండేలా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని లేదంటే ఎంతటి వారి కైనా చట్టబద్ధమైన శిక్ష తప్పదని హెచ్చరించారు... ఈ కార్యక్రమంలో సిఐ సీతారామిరెడ్డి తో పాటు... పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



## కానగూడూరులో అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

### – 14 ప్యాకెట్లు సీజ్

**దువ్వూరు , మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కానగూడూరు గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని రెవెన్యూ అధికారులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. అధికారుల కథనం ప్రకారం గ్రామంలోని సుబ్రహ్మణ్యం అనే వ్యక్తికి చెందిన వామి (గడ్డి వాము) వద్ద రేషన్ బియ్యం నిల్వ ఉంచినట్లు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జాన్సన్‌కు ముందస్తు సమాచారం అందింది.?ఈ మేరకు బుధవారం తన సిబ్బందితో కలిసి ఆర్ఐ జాన్సన్ అక్కడ ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో 14 ప్యాకెట్ల రేషన్ బియ్యం నిల్వ ఉన్నట్లు గుర్తించి, వాటిని వెంటనే సీజ్ చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రేషన్ బియ్యాన్ని నిల్వ ఉంచినందుకు సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. పేదలకు అందాల్సిన బియ్యాన్ని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆర్ఐ హెచ్చరించారు.?ఈ దాడుల్లో ఆర్ఐ జాన్సన్‌తో పాటు వీఆర్వో శోభ, వీఆర్ఏ , ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## స్నాతకోత్సవాన్ని వైవియూలోనే నిర్వహించాలి...

### – ఏ.బీ.వీ.పీ డిమాండ్...



పెండ్లిమర్రి మేజర్ న్యూస్ : మండలంలోని యోగి వేమన యూనివర్సిటీ ప్రధాన ద్వారం వద్ద బుధవారం అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ నాయకుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.... వివరాల్లోకి వెళితే,, యోగి వేమన విశ్వవిద్యాలయం ఈనెల 13 వ తేదీ నిర్వహిస్తున్న స్నాతకోత్సవాన్ని యూనివర్సిటీలో నిర్వహించకుండా ఎక్కడో బయట ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం చదువుల తల్లిని అవమానపరిచినట్లేనని, ఇక్కడ చదువుకున్న వందలాదిమంది విద్యార్థులు తమ పట్టాను (కాన్వకేషన్ సర్టిఫికెట్) తాము చదువుకున్న చదువుల తల్లి నెలవు లోనే అందిపుచ్చుకోవాలనే ఆశను అడియాశలు చేస్తున్న వై.వి.యూ... అధికారుల తీరు సరిగా లేదని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ పాల్గొంటున్న ప్రతిష్టాత్మకమైన స్నాతకోత్సవాన్ని యోగివేమన యూనివర్సిటీలోనే జరపాలని లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ఏ.బీ.వీ.పీ. అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి, జీ. భరత్ సింహ్ పేర్కొన్నారు. ఆందోళన చేపట్టిన ఏ.బీ.వీ.పి. నాయకులు, విద్యార్థులతో పెండ్లిమర్రి సీ.ఐ.దొర మాట్లాడుతూ సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు..

## ఆత్మబంధుకి అంతిమ సంస్కారం

కడప టౌన్, మేజర్ న్యూస్:- నగరంలోని శంకరాపురం వాస్తవ్యుడు నాగమల్ల శంకర్ 25 సంవత్సరాలు రైలు కిందపడి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. రిమ్స్ హాస్పిటల్ మార్చురీ నందు రైల్వే పోలీస్ వారు పోస్టుమార్టం అనంతరం పార్థివదేహాన్ని వారి తల్లి, భార్యకు అప్పగించడం జరిగింది. తల్లి శోభ 65 సంవత్సరాలు,భార్య నాగలక్ష్మి 32 సంవత్సరాలు విన్నపం మేరకు ఆ కుటుంబానికి వారి బంధువులు ఎవరు సహకరించకపోవడంతో శ్రీ కాశీ విశ్వనాథ సేవా సమితి వారిని సంప్రదించి అంత్యక్రియలు నిర్వహించమని విన్నవించగా హిందూ సాంప్రదాయం ప్రకారం దహన సంస్కారాలు నిర్వహించారు. దహన సంవత్సరాలు నిర్వహించిన శ్రీ కాశీ విశ్వనాథ సేవా సమితి వారిని పలువురు ఈ సందర్భంగా అభినందించారు.



# అక్రమ కేసుపై న్యాయ పోరాటం చేస్తాం..

### – వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రీ వంకెల పెద్ద పోలి రెడ్డి..



బద్వేల్ మేజర్ న్యూస్ : కూటమి నాయకులుమా సోదరునికేసు పై అక్రమంగా కేసు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఈ విషయంపై న్యాయ పోరాటం చేస్తాం అని వైసీపీ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వంకెల బాలెడ్డి తెలిపా రు.ఈ సందర్భంగా స్వగృహంనం దు నిర్వహించిన పాత్రికేయుల సమావేశం లో మాట్లాడుతూ

రెండు రోజుల క్రితం మా సోదరుడు బద్వేల్ జడ్.పి.టి.సి శ్రీ చిన్న పోలి రెడ్డి గారిని ఎటువంటి నోటీస్ లేకుండా అరెస్ట్ చేసి రిమాండ్ తరలించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. అక్రముగా పోలీస్ లు కేసు నమోదు చేసి న ఖీ×= రిపోర్ట్ మరియు రిమాండ్ రిపోర్ట్ లో 2010 మరియు 2011 వ సంవత్సరానికి సంబంధించి మా సోదరుడు సొసైటీ అధ్యక్షుడిగా ఉన్న కాలం లో ఐ సి డి పి కిసంబం ధించి 34 లక్షల రూపాయలుఅవినీ తి జరిగింది అని పేర్కొనడం జరి గింది.ప్రదానంగా 2014 నుండి 2019 వరకు తెలుగు దేశం ప్రభు త్వం అధికారం లో ఉన్నది నిజంగా మేము తప్పు చేసి ఉంటే అప్పుడు మీ ప్రభుత్వం లో చర్యలు ఎందు కు తీసుకోలేదు అని సూటిగా ప్రశ్ని స్తు న్నాను.నిజంగా మేము తప్పు చేసి ఉంటే 2019 నుండి 2024 వరకు మా ప్రభుత్వం అధికారం లో ఉన్నది మేము ఏదో ఒకటి మేనేజ్ చేసుకునే వాళ్ళం కదా అని అన్నారు.మా మీద పోలీస్ స్టేషన్ లో కేసు పెట్టిన ఇప్పటి సీఈఓ మహేష్ కుమార్ చేసిన అవకత వకల గుర్తించి మా ప్రభుత్వంలో సీఈవోనుండి క్లర్క్ గా డిమోషన్ ఇవ్వడం జరిగింది అని తెలిపారు.

ఈ మహేష్ కుమార్ అనే వ్యక్తిని తెలుగు దేశం పార్టీ నాయకులు మళ్ళీ నీకు ఉద్యోగం లో ప్రమోషన్ కల్పిస్తామని ఆశ చూపి లొంగ తీసుకొని మా మీద ఒక అక్రమ కంప్లైంట్ ఇప్పించడం జరిగింది అని ధ్వజమెత్తారు.ఒక అవినీతి ఉద్యోగి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం చాలా హాస్యాస్పదమన్నారు.మా రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్వలేక,మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ,వారి కుమారుడు రితేష్ రెడ్డి ఇద్దరూ కలిసి కుట్ర పన్ని మా మీద అక్రమ కేసు లు పెట్టించి రిమాండ్ కు తరలిం చడం జరిగింది అని తెలిపారు.

ఈ రోజు బద్వేల్ రూరల్ , మున్సిపాలిటీ పరిధి లో మాకు బలమైన వర్గం,బంధుత్వం ఉన్న కారణంగా ఏదో ఒక రకంగా మమ్మల్ని ఆర్థికంగా, రాజకీయంగా వచ్చే స్థానిక ఎన్నికల లోపు మా మానసిక స్థైర్యాన్ని దెబ్బ తీయాలని చాలా రకాలుగా ప్రయత్నాలు చేస్తా ఉన్నారు అని తెలిపారు. మాకు ఎన్ని ఇబ్బదు లు పెట్టినా మా అధ్యక్షుడు శ్రీ జగన్ మోహన్ రెడ్డి ,యం.పి శ్రీ అవినాష్ రెడ్డి , జిల్లా అధ్యక్షుడు శ్రీ రవీంద్ర నాథ్ రెడ్డి ,ఎమ్మెల్సీ డి సి గోవింద రెడ్డి ,ఎమ్మెల్యే డా.దాసరి సుధ , నాయకులు, కార్యకర్తలు ఎల్లవేళ లా మా కుటుంబానికి అండగా నిలవడంజరిగింది అని తెలిపారు. మాకు కష్ట కాలంలో ఒక ధైర్యాన్ని,భరోసాను కల్పించినావీరందరి కీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అని తెలి పారు.కచ్చితంగా ఈ అక్రమ కేసు గురించి న్యాయస్థానం ను ఆశ్రయించి న్యాయం జరిగేలా పోరాడతాతం అని తెలిపారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ శ్రీ జయరాం రెడ్డి,కౌన్సిలర్ శ్రీ ఓబుల్ రెడ్డి వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సివిల్స్ ఫలితాల్లో 920వ ర్యాంక్ సాధించిన రాజశేఖర్

### – లయన్స్ క్లబ్ ఆఫ్ మదనపల్లి ఆధ్వర్యంలో ఘనసన్మానం

### – రాజశేఖర్ విజయాన్ని యువత స్ఫూర్తిగా తీసుకోవాలని సూచనలు



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లె లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సివిల్స్ ఫలితాలలో జాతీయస్థాయి ర్యాంకు సాధించిన రాజశేఖర్ ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.బుధవారం స్థానిక సొసైటీ కాలనీలో గల లయన్స్ కంటి ఆసుపత్రి నందు ఈనెల 6వ తేదిన విడుదలైన యూపిఎస్సి సివిల్స్ నందు జాతీయ స్థాయిలో 920 ర్యాంక్ సాధించిన రాజశేఖర్ ను ప్రశంసిస్తూ ఆయన సతీమణి రజితతో కలిపి శాలువ,జ్ఞాపికలతో సన్మానించారు.ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ తాను పుట్టిన కొంత కాలానికే తల్లిదండ్రులు మరణిస్తే,పేదరికంలో వున్న అక్క అన్నీ తానై తాను చదువుకోవడానికి సహకారం అందించారని,ఆ దీనస్థితిలో తాను కన్న కలలను నిజం చేసుకోవడానికి మదనపల్లె లయన్స్ క్లబ్ కంటి ఆసుపత్రి చైర్మన్ బోడిపాటి భాస్కర్ నాయుడు అందించిన సహాయ,సహకారాలతో విద్య ను పూర్తిచేసి సివిల్స్ నందు ర్యాంక్ సాధించడానికి వీలు కలిగిందన్నారు.వారి సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.ఆయన సేవలను జీవిత కాలం గుర్తించుకొంటానన్నారు.అనంతరం బోడిపాటి భాస్కర్ నాయుడు మాట్లాడుతూ తల్లితండ్రులు లేకపోవడం,ఆర్థిక ఇబ్బందుల్లో ఉండి ఇంటర్మీడియట్లో మంచి మార్కులు సాధించిన రాజశేఖర్ ఆశయాన్ని గుర్తించి,ఐఐటి ప్రవేశ పరీక్ష రాయించి,ర్యాంక్ రావడంతో భువనేశ్వర్ నగరంలో ఇంజనీరింగ్ చదివించడం అందులో కూడా మంచి ప్రతిభను కనబర్చడంతో తిరిగి ఢిల్లీలో సివిల్స్ ప్రిపేర్ కావడానికి తాను వెన్నుతట్టి ప్రోత్సహించడం జరిగిందని,అయితే తమ ఆశలను వమ్ము చేయకుండా నిజం చేసిన రాజశేఖర్ పట్టుదలను అభినందించారు.ఆడిటర్ ప్రసాద్ మాట్లాడుతూ మదనపల్లె నియోజకవర్గం నిమ్మనపల్లికి చెందిన రాజశేఖర్ దయనీయ పరిస్థితిని,ఆయనలో ఉన్న ప్రతిభను గుర్తించిన బోడిపాటి భాస్కర్ నాయుడు అండగా నిలబడి ఆర్థికంగా సహకరించి ప్రోత్సహించడం వల్లే నేడు సివిల్స్ లో ర్యాంకు సాధించి సమాజానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ప్రతిభ ఉంటే ఏదైనా సాధించి మంచి ఫలితాన్ని అందుకోవచ్చుననడానికి రాజశేఖర్ జీవితమే నిదర్శనమని కొనియాడారు.భవిష్యత్తులో రాజశేఖర్ కూడా మరింత మంది పేదలకు అండగా నిలిచి,స్ఫూర్తిదాతగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ పిఆర్ఓ గౌతమ్ రెడ్డి,డాక్టర్ నివేదిత,మనోజ్,సురేష్,సిబ్బంది పాల్గొన్నారు.

## టీబీ పేషెంట్లకు అందుతున్న వసతులపై ఆరాలి



కలికిరి మేజర్ న్యూస్ : నేషనల్ ట్యూబర్క్యులోసిస్ ఎలిమినేషన్ ప్రోగ్రామ్ ( ఎన్టిఈపి) కార్యక్రమంలో భాగంగా టీబీ కేసుల వాలిడేషన్ కోసం వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ కన్సల్టెంట్ డా. నితీష్ రామ్ సి హెచ్ సి కలికిరి , మేడికుర్తి పీహెచ్సి పరిధిలో పర్యటించారు. ఈ సందర్భంగా గుర్తించిన టిబి పేషెంట్లను వారి ఇళ్ల వద్దకు వెళ్లి హోమ్ విజిట్ నిర్వహించి, చికిత్స తీసుకుంటున్న చికిత్స విధానం, ఔషధాలు సక్రమంగా వాడుతున్నారా లేదా అనే విషయాలను పరిశీలించారు. నిక్షయ్ పోషణ పథకం ద్వారా 1000 రూ. లు జమ అవుతుంది, లేదా పోషణ కిట్ పే దాతలు పేషెంట్లకు పూర్తి చికిత్స తీసుకోవాల్సిన అవసరం, పోషకాహారం తీసుకోవడం, మరియు కుటుంబ సభ్యులు జాగ్రత్తలు పాటించడం గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం ద్వారా టిబి వ్యాధి నిర్మూలనలో భాగంగా కేసుల సరైన ధృవీకరణ జరుగుతుందని, పేషెంట్లు పూర్తిగా కోలుకునేలా వైద్య సిబ్బంది కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది , ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.




# దాతృత్వం చాటుకున్న నరేన్ దాస్ మోర్ బాయ్ బుద్రాని ట్రస్ట్

**- కడప ఎల్.వి ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూషనుకి రూ.5 కోట్లు విరాళం**

**- సీనియర్ సిటీజన్స్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.మునిగోపాలకృష్ణ**

మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : మహారాష్ట్ర స్టేట్ ప్రకాష్ నారాయణ్ బోర్ గావ్ కర్ నరేన్ దాస్ మోర్ బాయ్ బుద్రాని ట్రస్ట్ సిఈఓ ఆధ్వర్యంలో ట్రస్టు తరపున 5 కోట్లు విరాళంగా ఇచ్చి ఆంధ్రప్రదేశ్,తెలంగాణ,కర్ణాటక,ఒడిస్సా రాష్ట్రాలలో సేవలను అందిస్తున్నారు.కడపలోని ఎల్.వి.ప్రసాద్ (ఐ) ఇనిస్టిట్యూట్ కు వచ్చి అడ్మిన్ విజయ్ కుమార్ ద్వారా క్యాన్సర్ రోగులకు కౌన్సిలింగ్,కౌన్సిలింగ్ ఫర్ చిల్డ్రన్ వాల్యూ ఎడ్యుకేషన్,కౌన్సిలింగ్ ఫర్ పేరెంట్స్ అండ్ చిల్డ్రన్,క్యాన్సర్ రోగులకు ఆర్థిక సహాయం, మిడ్డే మీల్స్ ఫర్ చిల్డ్రన్,హార్ట్ ఆపరేషన్ చిల్డ్రన్స్ కు సహయ,సహకారాలు అందిస్తున్నారని తెలిపారు.ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాల నుండి హెల్ప్ఏజ్ ఇండియా అండ్ డైరెక్టర్ మొహమ్మద్ రజా సూచనల మేరకు ఆంధ్రప్రదేశ్ సీనియర్ సిటీజన్స్ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఎన్.ముని గోపాల కృష్ణ,మీడియా ఇంజనీర్ కరుణాకర్,ప్రఖ్యాత బోన్ స్పెషలిస్ట్ డాక్టర్ రామచంద్రయ్యలు సీఈఓ నారాయణ్ ను కలిసి ట్రస్ట్ తరపున వారు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ మునిగోపాలకృష్ణకు సీఈఓ ప్రకాష్ నారాయణ్ అన్ని విషయాలు తెలియజేస్తు 2024-25 వార్షిక నివేదిక వివరాలు అందజేశారు.నేత్ర వైద్య విజ్ఞాన సంస్థలో జరిగే కార్యక్రమాలను,ట్రస్ట్ సేవలను వివరించారు.

# కడప అభివృద్ధికి మారుపేరు ఎమ్మెల్యే ఆర్.మాధవి రెడ్డి

కడప టౌన్, మేజర్ న్యూస్: నగరంలోని 27వ డివిజన్ గౌస్ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో డివిజన్ ఇన్చార్జి అమానుల్లా షేక్, టిడిపి ముస్లిం మైనార్టీ నాయకులు లయన్ పటాన్ ఖాదర్ భాషా లు మీడియాతో మాట్లాడారు.కడప నగరం అభివృద్ధి పనుల్లో కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి రెడ్డి సారధ్యంలో పరుగెతుందని హర్షం వ్యక్తం చేశారు.2019 నుంచి 2024 వరకు వైసిపి హయాంలో అక్రమాలు,దౌర్జన్యం, భూ కబ్జాలు జరిగేవి మరీ ముఖ్యంగా కడప నగరం అభివృద్ధికి ఆమడ దూరంలో వెళ్లిపోయిందన్నారు.2024 లో తెలుగుదేశం పార్టీ గెలిచినప్పుడు నుంచి మరి ముఖ్యంగా కడప నియోజకవర్గ చరిత్రను తిరగ రాసిన కడప ఎమ్మెల్యే ఆర్. మాధవి రెడ్డి మొదటిసారిగా రాజకీయాల్లో వచ్చి ఒక వీర మహిళ గా దూసుకెళ్లిపోయి ప్రత్యర్థులు గుండెల్లో దడ పుట్టించారు.ఎన్నికల్లో కడప నగర ప్రజలకు వాగ్దానం చేసిన షామీరియా బ్రిడ్జి,లా కాలేజ్ బ్రిడ్జి రూ.20 కోట్లతో ప్రారంభించి శరవేగంగా పనులు కూడా జరుగుతున్నాయి.స్థానిక ప్రజలు గత ప్రభుత్వం వారు టెంకాయలు కొట్టి పనులు చేయకుండా నిర్లక్ష్యం చేశారన్నారు.కడప చరిత్రలో ఏ నాయకుడు చేయని పని బుగ్గ వంక జంగిల్ క్లీన్ చేయడం,అప్పుడే తుఫాను వచ్చి వర్షపు నీళ్ళు నిలబడగా సాఫీగా పోయాయన్నారు.ఈ ఆలోచన ఏ నాయకుడు చేయలేదన్నారు. ఎమ్మెల్యే ఎల్లవేళలా ప్రజలు అందుబాటులో ఉండి ప్రజల సంక్షేమం ప్రజల శ్రేయస్సుకు పాటుపడుతుంన్నారు.ఇది కడప నగర ప్రజలు చేసుకున్న అదృష్టమన్నారు. మన విజినరీ నాయకుడు సీఎం నారా చంద్రబాబునాయుడు సారధ్యంలో తాము పనిచేస్తున్నందుకు చాలా గర్వంగా ఉందన్నారు.కడప నగర అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే మాధవి,మన సీఎం చంద్రబాబు తోనే సాధ్యమని చెప్పారు.ఈ సమావేశంలో 27వ డివిజన్ గౌస్ నగర్ అమానుల్లా యువ సైన్యం నారాయణ,పీరుల్లా,గౌస్ పాల్గొన్నారుద.




# శతాబ్దాలు మారిన మాయని గాయం కోవిడ్ మహమ్మారి

వేంపల్లె మేజర్ న్యూస్: ఎంతో అనామకంగా మారుమూల ప్రాంతమైన చైనాలోని వుహాన్ లో ప్రారంభమై దావా నలమూల యావత్ ప్రపంచాన్ని, మానవాళిని కలవరపరిచిన సంఘటన 2019 కోవిడ్. నేడు ఐక్యరాజ్యసమితి అధికార పూర్వకంగా కోవిడ్డును ధ్రువీకరించినటువంటి రోజు అని డాక్టర్ బాలకొండ గంగాధర్,

(చరిత్ర ఆచార్యులు) ప్రభుత్వ డిగ్రీ కళాశాల, వేంపల్లె అన్నారు.

దక్షిణాఫ్రికాలో ప్రారంభమైన హెచ్ఐవి వ్యాధి ప్రపంచవ్యాప్తంగా విస్తరించడానికి కొన్ని సంవత్సరాలు కాగా, కోవిడ్ కు కారణమైన కరోనా వైరస్ ప్రపంచాన్ని చుట్టుముట్టడానికి కొన్ని నెలలు మాత్రమే తీసుకొని అన్ని వర్గాల ప్రజలను, అన్నిదేశాల ఆర్థిక వ్యవస్థలను, సామాజిక పరిస్థితులను ముఖ్యంగా చెప్పాలంటే ఆధునిక మానవాళి జీవితాన్ని అతలాకుతలాం చేసింది. ఒక వ్యక్తి దగ్గు లేదా తుమ్ముల ద్వారా వచ్చే చిన్న నీటి బిందువుల ద్వారా(డ్రాప్లెట్స్)సంక్రమించే అంటూ వ్యాధి ప్రజల బంధాలను,ఆత్మీయతలను దెబ్బతీసి చివరికి మాట్లాడుకోవడం కూడా ఆపేసేయడానికి కారణమైంది. దాదాపు ఆరు సంవత్సరాలు దాటినప్పటికీ దాని ప్రభావం నుంచి నేడు ఏ ఒక్కరు బయట పడలేకపోయారు. కళ్ళముందరే ఆత్మీయులు చనిపోయిన పలకరించే ఆత్మస్థైర్యాన్ని, ధైర్యాన్ని అనుబంధాలను తెంచేసిన మహమ్మారి కరోనా.

పెద్ద చిన్న, బీద సంపద, ఆడ మగ, చదువు నిరక్షరాస్యత లతో సంబంధం లేకుండా అన్ని వర్గాల ప్రజలను దెబ్బతీసి కరోనా మహమ్మారి అందరికీ వర్తిస్తుందని సమభావాన్ని అయితే మాత్రం మిగిల్చింది. ఇలాంటి పరిస్థితులలో మనం నిజంగానే కరోనా నుంచి బయటపడ్డామా లేదా అనే విషయం తెలియాల్సింది. అయితే ఇలాంటి విపత్తు మరోసారి విజృంభించినట్లయితే ప్రపంచ దేశాలు నిజంగానే వాటిని ఎదుర్కొనే సత్తా కలిగి ఉన్నాయా అనే విషయం మరో ప్రశ్న. మరో ముఖ్య విషయం ఏమిటంటే యావత్తు ప్రపంచం నేడు మూడో ప్రపంచ యుద్ధం ముంగిట నేపథ్యంలో అంటే ఇరాన్, ఇజ్రాయిల్, అమెరికా దేశాలు, రష్యా, ఉక్రెయిన్ యుద్ధం చిలికి చిలికి గాలివానగా మారే ప్రమాద ఉండడమే అనిపిస్తున్నది. ఎందుకంటే చరిత్ర మరువని సత్యాలు ఎన్నో మనముందర ఉన్నాయి. ఉదాహరణకు ఆస్ట్రేలియా యువరాజు హత్య మొదటి ప్రపంచ యుద్ధానికి, జర్మనీ పోలాండ్ ఆక్రమణ రెండో ప్రపంచ యుద్ధానికి దారితీస్తాయని నాటి చరిత్రకారులు, రాజనీతి వేత్తలు ఎవరు అంచనా వేయలేదు. కావున నేటి సంఘటనలు దేనికి దారి తీస్థాయి చెప్పలేం. అందువలన కరోనా మహమ్మారి ప్రారంభమైన నేటి రోజు దాని పర్యవసాలను పునః సమీక్షించుకోవాల్సిన అవసరం ఉంది.

కరోనా మహమ్మారి లక్షలాది ప్రాణాలను బలితీసుకొని ఆరోగ్య పరిస్థితుల లోపాలను ఎత్తి చూపింది. దానితోపాటు ప్రజల ఆరోగ్య స్థితిని ముఖ్యంగా పట్టణ ప్రజల ఆరోగ్య పరిస్థితినీ ఏలెత్తి



చూపించింది. పట్టణ ప్రజలతో పోల్చినప్పుడు గ్రామీణ ప్రజలు బాగా ధైర్యంగా కరోనా మహమ్మారిని ఎదుర్కొన్నారు అనడంలో సందేహం లేదు. వాస్తవంగా చెప్పాలంటే చాలా గ్రామాలు కరోనా మహమ్మారిని పట్టించుకోలేదు. అయితే పట్టణ,నగర ప్రజల ఆరోగ్య విధానం, వ్యాయామం విధానం లోపభూయిష్టమైనదని ఈ మహమ్మారి రుజువు చేసింది. మొట్టమొదటిసారిగా యావత్ ఆధునిక ప్రపంచం లాక్డౌన్లు,క్వారంటైన్ లు, ప్రయాణ పరిమితులను ప్రజలకు పరిచయం చేసిన మహమ్మారి ఈ కరోనా. దీనితో ఆర్థికరంగం కుదేలై ప్రపంచ వాణిజ్యం స్తంభించింది. నిరుద్యోగం ప్రబలింది, విద్యారంగం పెను మార్పులు గురై ఆన్లైన్ విద్యకు ప్రాణం పోసింది. సామాజిక జీవితంలో సైతం పేనుమార్పులు సంభవించాయి. ప్రజలు భయం, ఒంటరితనం స్థితిని అనుభవించారు. కుటుంబాలు వేరుపడ్డాయి. మానవత్వంను భయం తో వదిలేయాల్సి వచ్చింది. మానసిక ఆరోగ్య సమస్యలు పెరిగి బ్రతికి ఉన్నట్లుగానే ఒకరినొకరు దూరం పెట్టడం ప్రారంభించారు. ఎంత బతికిన బ్రతుకింతే అనే నిట్టూర్పు స్థాయికి ప్రజలు దిగజారారు. అయితే ఈ సందర్భంలో ఆరోగ్య పట్ల అవగాహన పెరగడం మనం గమనించాలి. మాస్కు ధరించడం, చేతులు శుభ్రం చేసుకోవడం, నూనె వంటల స్థానంలో ఆరోగ్య భద్రతను గురించి వంటకాలు రావడం, మనిషి రోగ నిరోధక శక్తిని పెంచేందుకు ఆహారం పట్ల ప్రజలకు అవగాహన పెరగడం అభినందించదగ్గ విషయం.

కరోనా మహమ్మారి ఆధునిక మానవాళికి అందించిన మరో లక్షణం అతి తక్కువ సమయంలో వ్యాక్సిన్ల అభివృద్ధి, టీకాలను రూపొందించడం, అంతర్జాతీయంగా శాస్త్రీయ సహకారం, సాంకేతిక అభివృద్ధి సాధించడం ముఖ్యమైనవి. దీనితోపాటు డిజిటల్ సాంకేతిక అనగా ఆన్లైన్ విద్య, ఆన్లైన్ వ్యాపారం, వర్క్ ఫ్రం హోం, టెలి మెడిసిన్, డిజిటల్ కమ్యూనికేషన్ సాధనాలు, డిజిటల్ పరివర్తనను మరింత వేగవంతం చేసి కష్టకాలంలో సైతం మానవుడు బతకడానికి సాధనాలుగా నిలిచాయి. అంతేకాకుండా ఈ కరోనా మహమ్మారి నేటి ప్రజలకు అనేక పాఠాలను నేర్పింది ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేసుకోవడం, అంతర్జాతీయంగా సమన్వయంతో సహకరించడం, ప్రజలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ రావడానికి ప్రయత్నం చేయడం, శాస్త్రీయ పరిశోధనలకు అత్యంత ప్రాముఖ్యతను ఇవ్వడం, సంక్షోభాల సమయంలో పరస్పరం అన్ని దేశాలు సహకరించుకొని గౌరవించుకోవడం ద్వారా ఇలాంటి విపత్కర పరిస్థితుల నుంచి ప్రజలు ప్రభుత్వాలు. తొందరగా బయట పడగలమని భావించవచ్చు.

# విద్యార్థుల అభివృద్ధి - ఉమ్మడి పర్యవేక్షణతోనే సాధ్యం

**- అగ్రికల్చర్ పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ ప్రసన్నలక్ష్మి**

కలికిరి మేజర్ న్యూస్ : ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ఉమ్మడి పర్యవేక్షణతోనే విద్యార్థులు అభివృద్ధి చెందుతారని అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ప్రసన్నలక్ష్మి తెలిపారు. స్థానిక వ్యవసాయ పాలిటెక్నిక్ మరియు వ్యవసాయ ఇంజనీరింగ్ పాలిటెక్నిక్ కళాశాల లో బుధవారం తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రసన్న లక్ష్మి రావూరి విధ్యార్థుల తల్లిదండ్రులు తో మాట్లాడుతూ తమ పిల్లలు ఎలా చదువుతున్నారు, కళాశాలలో ఎలా ఉంటున్నారు తదితర అంశాలను తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు కళాశాల యజమాన్యాన్ని సంప్రదించి తెలుసుకోవాలని సూచించారు. సెలవులలో ఇంటికి వచ్చినపుడు ఫోన్ వినియోగం తగ్గించి, రోజులో రెండు గంటలైన వారు చదువుపై శ్రద్ద ఉంచగలిగేలా చేయడం వల్ల వారి పిల్లలు మరింత వృద్ధిలోకి వస్తారని తెలిపారు. తద్వారా పిల్లల లో చదువు పై శ్రద్ధ పెరిగి వారి భవిష్యత్ బాగుంటుందని తెలిపారు. వ్యవసాయ పాలిటెక్నిక్ మరియు వ్యవసాయ ఇంజనీరింగ్ కోర్సులు చేసిన తరువాత పిల్లలని అక్కడితో నిలిపివేయకుండా ఉన్నత చదువులను చదివించాలని తల్లిదండ్రులను కోరారు. తరువాత కళాశాల ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో ప్రత్యేకంగా సమావేశమై చదువులో వారి పిల్లల ప్రోగ్రెస్ గురించి క్షుణ్ణంగా విశదీకరించారు. తదుపరి కార్యక్రమంలో తల్లిదండ్రులు వారి అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఎ. దామోదర మరియు ఉపాధ్యాయులు పి. హర్షవర్ధని, డి. మానస, డా. జె. త్రివిక్రమ రాజు, కె. హిమబిందు, సి. వరలక్ష్మి కె. జ్యోస్న, జె. గురుప్రకాశ్, తల్లిదండ్రులు , విద్యార్థులు పాల్గొన్నారు.




# కలిచెర్ల మౌలాకా పహాడ్ వద్ద నేడు ఘనంగా ఫాతిహా

**- ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు**

పెద్దమండ్యం,మేజర్ న్యూస్ : తంబళ్లపల్లి నియోజకవర్గం,పెద్దమండ్యం మండలం,కలిచర్లలోని మౌలాకా పహాడ్ దర్గా వద్ద బుధవారం సాయంత్రం ఇఫ్తార్,ఫాతిహా కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహిస్తున్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు.పవిత్ర రంజాన్ మాసం 21వ రోజు సందర్బంగా హాజరత్ మౌలా ఆలీ వారి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు చెప్పారు.కడప అమీన్ పీర్ దర్గా పీఠాధిపతి హజరత్ క్వాజా సయ్యద్ షా,ఆరిఫుల్లా మొహమ్మద్ హుస్సేనీ కార్యక్రమానికి హాజరవుతారన్నారు.కార్యక్రమ ఏర్పాట్లను ఎంపిడిఓ శ్రీధర్ రావు ఆర్ డబ్ల్యూఎస్ ఏఈఈ,కలిచెర్ల,ఎన్.ఓ పల్లి పంచాయతీ కార్యదర్శులు,సచివాలయం సిబ్బందితో కలిసి పరిశీలించారు.కార్యక్రమ నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు ఎంపిడిఓ తెలిపారు.



## ఇఫ్తార్ విందులో పాల్గొన్న వైయస్ మధు రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్,:** పులివెందుల పట్టణంలోని లయోలా డిగ్రీ కళాశాల రోడ్డులో ఉన్న ఫిర్దోస్ మసీదులో కో ఆప్షన్ నెంబర్ సెమీ ఉల్లా ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి తొండూరు మండల ఇన్చార్జి వైయస్ మధు రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై రోజా( ఉపవాస) ఉన్నటువంటి ముస్లిం సోదరులకు విందు భోజనాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్‌చిన్నప్ప,వైఎస్ఆర్సిపిపట్టణఅధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ , నూర్ భాష సంఘం అధ్యక్షులు ఓతురు రసూల్ , బీసీ సెల్ కార్యదర్శి కనక, రాష్ట్ర వైఎస్ఆర్ సిపి సంయుక్త కార్యదర్శి చంద్రమౌళి, వీరారెడ్డి,రాజేష్ నాయుడు, నాగరాజు, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా నాయకులకు గుర్తింపు కార్డులు వచ్చాయి

**– నియోజవర్గం బూత్ కమిటీ అధ్యక్షుడు రెడ్డిహరి వెల్లడి**




**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** మండలంలోని పలువురు సీనియర్ వైసీపీ నాయ కులకు పార్టీ గుర్తించి పలు కీలక బాధ్యతలను అప్పగిం చింది.పార్టీ జాతీయ అధ్య క్షుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, పార్టీ తరపున తన సైన్యానికి వారి ఫోటోతో కూడిన పార్టీ ఐడెంటి కార్డు బి.కొత్తకోట మండలం, గొల్లపల్లి చెందిన నియోజవర్గం బూత్ కమిటీ అధ్యక్షుడు రెడ్డి హరి అందు కు న్నారు.ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో జగనన్న సైన్యంగా గుర్తిస్తూ ఇచ్చిన ఐడెంటి కార్డుతో మరింత ఉత్సాహంతో పనిచేసి2029లోవైయస్సార్సీపిఅధికారంలోకి వచ్చేందుకు, వైయస్ జగన్మో హన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకునేందుకు శక్తివంచన లేకుండాపనిచేస్తామన్నారు.తనకు ఈపదవిఇచ్చినందుకుసహకరించిన ఎంపి మిథున్‌రెడ్డి,ఎమ్మెల్యేపెద్దిరెడ్డిద్వారకనాథ్‌రెడ్డికికృతజ్ఞతలు తెలిపారు. తనతో పాటు బి.కొత్తకోట మండలం కో – ఆప్షన్ మెంబర్ షేక్ నాసర్ వలి కి కూడా జిల్లా ముస్లిం మైనార్టీ వింగ్ సెక్రెటరీగా గుర్తింపు కార్డు వచ్చిందని తెలిపారు.

## 308 కేసులు రూ.74,425 జరిమానా విధించిన పోలీసులు

కడప క్రైమ్ మేజర్ న్యూస్: ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్.పీ నచికేత్ విశ్వనాథ్ హెచ్చరించారు. బుధవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన వాహన తనిఖీల్లో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 308 కేసులు నమోదు చేసి, రూ. 74,425 జరిమానా విధించడం జరిగిందని ఎస్.పీ తెలిపారు. కార్లలో వెళ్లే వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని రాంగ్ రూట్ డ్రైవింగ్ ప్రమాదకరమని , రాంగ్ రూట్ డ్రైవింగ్ పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుని అందజేసిన ఎమ్మెల్యే



దువ్వూరు,మేజర్ న్యూస్ : ఇటీవల అనారోగ్యంతో గాయపడి మరణించిన దువ్వూరు మండలం గుడిపాడు గ్రామానికి చెందిన చిట్టి బోయిన రాముడు మరణించడంతో అతని భార్య చిట్టి పోయిన రెడ్డమ్మకు సీఎం రీలిప్ ఫండ్ ద్వారా 1,16000 చెక్కులు అందడం జరిగింది. ఈ సందర్భంగా బుధవారం ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ ప్రొద్దుటూరు పట్టణంలోని తన స్వగృహంలో టిడిపి మండల కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి సమక్షంలో ఒక లక్ష 16 వేల రూపాయలు చెక్కును అందించడం జరిగింది . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రుణపడి ఉంటారని తెలిపారు. అనారోగ్యంతో ఎవరైనా ఇబ్బందులు పడకూడదని ఉద్దేశంతో సీఎం రిలీఫ్ ఫండ్ ను అందజేయడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి, టిడిపి నాయకులు గంగిరెడ్డి గారి భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి ఆవిర్భావ వేడుకలో పాల్గొనండి

**- నాయకులకు, కార్యకర్తలకు ముడమాల ప్రభాకర్ రెడ్డి పిలుపు**



అట్లూరు, మేజర్ న్యూస్:దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధన కోసం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల ఆశీర్వాదాలు తో 2011 మార్చి 12న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని స్థాపించడం జరిగిందని నేటితో 15 సంవత్సరాలు పూర్తి చేసుకుని 16 సంవత్సరంలోకి వైసిపి పార్టీ అడుగుపెడుతున్న సందర్భంగా నేడు ఉదయం 9:30 గంటలకు బద్వేల్ లోని ఎన్జీవో కాలనీ వద్ద వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద వైఎస్ఆర్సిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ డిసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధా ఇరువురు కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా పాల్గొంటారని కావున అట్లూరు మండలంలోని వైయస్సార్ సిపి నాయకులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని వైసీపీ ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేయాలని అట్లూరు మండల వైసీపీ అధ్యక్షుడు ముడమాల ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు